www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 15 సంచిక : 16 | మంగళవారం 15, అక్టోబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00






# సాయిబాబాకు ఘనంగా నివాళి

●గన్‌పార్క్ వద్ద నివాళి అర్పించిన ప్రముఖులు

●అనంతరం గాంధీ ఆస్పత్రికి బాడీ అప్పగింత

వార్త 4లో

# పెట్టుబడులతో రండి

## ఫాక్స్‌కాన్ కంపెనీ పురోగతిని పరిశీలించిన రేవంత్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చే కంపెనీలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో సంస్థలకు ఎలాంటి అనుమానాలు అక్కరలేవన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ శివారు కొంగరకలాన్‌లోని ఫాక్స్ కాన్ కంపెనీని సోమవారం సాయంత్రం సందర్శించారు. తెలంగాణలో మరిన్ని విభాగాల్లో పెట్టబడులకు ఫాక్స్ కాన్ ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. కొంగరకలాన్ లో ఫాక్స్‌కాన్ ప్రతినిధులతో సమావేశమై కంపెనీ పురోగతి, ఇతర అంశాలను సీఎం రేవంత్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫాక్స్‌కాన్ చైర్మన్ యాంగ్ లియూతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. రాష్ట్రంలో ఫాక్స్ కాన్ కంపెనీకి కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనలో అన్ని విధాలుగా సహకరిస్తామని స్పష్టం చేశారు.






# మొండాలో ముత్యాలమ్మ విగ్రహం ధ్వంసం

●స్థానికుల ధర్నాతో కుమ్మరిగూడలో ఉద్రిక్తత

●ఆలయాన్ని సిపితో కలసి సందర్శించిన కిషన్ రెడ్డి

వార్త 2లో

# దసరాకు మద్యం కిక్కు

ఒక్కరోజే 200 కోట్లఅమ్మకాలు జరిగినట్లు వెల్లడి

వార్త 2లో



## ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు

# అవకాశాలు తక్కువ

●సాధారణస్థాయి వారితో పోటీ పడలేక పోతున్నారు

●వికలాంగుల కోసం జాబ్ పోర్టల్ ప్రారంభించిన మంత్రి సీతక్క

2






# సీనియర్ జర్నలిస్టులపై దాడి దుర్మార్గం

●సిఎం సెక్యూరిటీ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

వార్త 2లో

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిన్న నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీ అత్యుత్సాహం ప్రదర్శించి రచయిత, ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరిపై రేవంత్ రెడ్డి సెక్యూరిటీ సిబ్బంది దాడికి పాల్పడ్డారు.
ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు.

## కొండా సురేఖ వ్యాఖ్యలపై

# కెటిఆర్ పరువు నష్టం

●పరువుకు భంగం కలిగించినందుకు కఠిన చర్యలు తీసుకోవాలి

●18వ తేదీకి వాయిదా వేసిన నాంపల్లి కోర్టు

2

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మీద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావాపై నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టులో సోమవారం విచారణ జరిగింది. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 18వ తేదీకి వాయిదా వేసింది.



వార్త 2లో

# రాగల ఐదు రోజులు వర్షాలు

# క్యాట్‌ను ఆశ్రయించిన ఐఏఎస్‌లు

## తెలంగాణలోనే కొనసాగించాలని రిక్వెస్ట్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ కేడర్‌కు చెందిన పలువురు ఐఏఎస్ అధికారులను డీవోపీటీ ఏపీకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నలుగురు ఐఏఎస్ అధికారులు సోమవారం కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు వాకాటి కరుణ, వాణి ప్రసాద్, ఆమ్రపాలి, సృజన వేర్వేరుగా క్యాట్‌లో పిటిషన్లు దాఖలు చేశారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయాలని ఐఏఎస్ అధికారులు కోరారు. తెలంగాణలోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.



# ఉక్కు పిడికిలితో సమాధానం చెప్తాం

మంత్రి కొండా సురేఖ వార్నింగ్!

వార్త 2లో

# ప్రధాని మోడీతో అతిషి భేటీ

## సిఎంగా బాధ్యతలు చేపట్టాక కలిసినట్లు వెల్లడి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషిసోమవారంనాడు కలుసుకున్నారు. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి సారి ఆమె ప్రధానిని కలుసుకున్నారు. సమావేశం ఎజెండా ఏమిటనేది మాత్రం వెంటనే తెలియలేదు. ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసం కేటాయింపుపై లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు, ప్రభుత్వానికి మధ్య మాటల యుద్ధం నడుస్తున్న తరుణంలో ప్రధానితో అతిషి సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రధానిని ఢిల్లీ సీఎం కలుసుకున్నట్టు పీఎంఓ ఒక ట్వీట్‌లో ధ్రువీకరించింది. అయితే ఇంతకు మించిన సమాచారం ఏదీ తెలియజేయలేదు. ప్రధానితో సమావేశమైనట్టు 'ఎక్స్' వేదకగా అతిషి తెలిపారు. ఢిల్లీ అభివృద్ధికి, సంక్షేమానికి కేంద్రం సహకరిస్తుందని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎక్సైజ్ పాలసీ కుంబకోణంలో ఐదు నెలల జైలు అనంతరం బెయిలుపై విడుదలైన అరవింద్ కేజ్రీవాల్ తన సీఎం పదవికి రాజీనామా చేయడంతో అతిషి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు.





# తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు

వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ ఏర్పాటుపై కెటిఆర్ ఆగ్రహం

వార్త 2లో

# మోండాలో ముత్యాలమ్మ విగ్రహం ధ్వంసం

## స్థానికుల ధర్నాతో కుమ్మరిగూడలో ఉద్రిక్తత

## ఆలయాన్ని సిపితో కలసి సందర్శించిన కిషన్ రెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

:సికింద్రాబాద్‌లోని మోండా మార్కెట్ సమీపంలోని కుమ్మరిగూడలో ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహం ధ్వంసమైంది. దీంతో స్థానికంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆలయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసమైందని ఉదాయన్నే తెలుసుకున్న స్థానికులు పెద్ద ఎత్తున చేరుకొని ఆందోళన చేపట్టారు. దోషులను వెంటనే పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని ప్రభుత్వం కఠినంగా ఉండాలని చెబుతున్నారు. సికింద్రాబాద్ మోండా మార్కెట్ సమీపంలోని కుమ్మరిగూడలో ముత్యాలమ్మ ఆలయం అమ్మవారి విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. ఈ విషయం తెలియడంతో ఆలయం వద్దకు పెద్ద సంఖ్యలో స్థానికులు చేరుకుని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు భారీగా మోహరించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలయం వద్దకు చేరుకున్నారు. సీపీ సీవీ ఆనంద్‌తో కలిసి గుడి లోపలికి వెళ్లి పరిశీలించారు. పోలీసు ఉన్నతాధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మరోవైపు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణెళిశ్ ఘటనాస్థలికి చేరుకుని స్థానికులతో మాట్లాడారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఇప్పటికే ఒకర్ని అరెస్టు చేశారు. సికింద్రాబాద్‌లో ఈ మధ్య కాలంలో ఆలయాల్లో విగ్రహాలు తరచూ దుండగులు ధ్వంసం చేస్తున్నారు. ఇలాంటి కేసులు ఈ మధ్య కాలంలోన రెండు నమోదు అయ్యాయి. రెండు రోజుల క్రితం ఓ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు విరగొట్టారు. ఆదివారం రాత్రి మరో విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. ఈ విగ్రహం ధ్వంసం కేసులో ఓ వ్యక్తిని స్థానికులు పట్టుకున్నారు. ఆ ప్రాంతంలో అనుమాస్పదం గా తిరుగుతున్న వ్యక్తికి దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. మరికొందుర పరారైనట్టు స్థానికులు చెబుతున్నారు స్థానికులు చెప్పిన ఆనవాళ్ల ప్రకారం పరారైన వ్యక్తుల కోసం గాలిస్తున్నారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల ఫుటేజ్‌ను కూడా పరిశీలిస్తున్నారు. విగ్రహం ధ్వంసమైన ఘటనపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సీరియస్ అయ్యారు. గుడిలోపలికి వెళ్లి వివరాలపై ఆరా తీశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని దేవాలయాల్లో సీసీ కెమెరాలు పెట్టాలని అన్నారు.

# సీనియర్ జర్నలిస్టులపై దాడి దుర్మార్గం

## సిఎం సెక్యూరిటీ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిన్న నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీ అత్యుత్సాహం ప్రదర్శించి రచయిత, ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరిపై రేవంత్ రెడ్డి సెక్యూరిటీ సిబ్బంది దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. అలయ్ బలయ్ కార్యక్రమంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరిపై రేవంత్ రెడ్డి సెక్యూరిటీ సిబ్బంది దాడి చేయడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. పోలీసుల అనుచిత ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తున్నాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు. గవర్నర్ బండారు దత్తాత్రేయ స్వయంగా ఫోన్ చేస్తే వెళ్లాం.. రేవంత్ రెడ్డి వస్తున్నాడని అతని సెక్యూరిటీ నా గొంతు నొక్కి తోసేశారు, నా మిత్రుడు యాదగిరి కాలి పైన తొక్కితే నెత్తురు వచ్చిందని మాడభూషి శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు. సెక్యూరిటీ అంటే చంపడమా? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తూ ఉంటే చుట్టూ ఉన్నవాళ్లు పోలీసులా? లేక ప్రైవేట్ సైన్యమా? సీఎం కోసం అక్కడ ఉన్న ప్రతి వాడిని చంపేయాలా? అని ప్రశ్నించారు. అదృష్టవశాత్తు చావు నుంచి తప్పించుకుని, బయటపడ్డాం. సీఎం గారూ! వేదిక వద్దకు వచ్చే ముందు జనాన్ని చంపేయకండి. మీ అలయ్ బలాయ్ లేకపోతే మానేయండి.. సామాన్యుల్ని చంపకండి బండారు దత్తాత్రేయ గారూ అంటూ శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు.

# దసరాకు మద్యం కిక్కు

## ఒక్కరోజే 200 కోట్ల అమ్మకాలు జరిగినట్లు వెల్లడి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

దసరా పండుగ నేపథ్యంలో తెలంగాణలో జోరుగా మద్యం అమ్మకాలు కొనసాగాయి. రాష్ట్రంలో దసరా మద్యం అమ్మకాలు రూ. 1100 కోట్లు దాటాయి. ఈ నెల 11న ఒక్కరోజే రూ.200.44 కోట్లు, 10న రూ.152 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. అక్టోబర్ 1 నుంచి 10 వరకు రూ.852.40 కోట్ల విలువైన మందు అమ్ముడైనట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. బార్లు, మద్యం దుకాణాలతో పాటుగా పబ్ లలోనూ అమ్మకాలు పెరిగాయి. దీంతో సర్కార్ ఖజానాకు.. మద్యం భారీగా ఆదాయం తెచ్చి పెట్టింది. మద్యం అమ్మకాల్లో ఎప్పటిలాగే హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది. ÷ూష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1,171బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటుగా పబ్బుల్లోనూ మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. దసరాకు ముందు నుంచే మొదలైన మద్యం కిక్కు శని, ఆదివారాల్లో పీక్స్‌కు చేరింది. సెప్టెంబర్ 30 వరకు 2 వేల 838 కోట్ల అమ్మకాలు జరగ్గా? అక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ 1,100 కోట్ల మేర విలువైన 10 లక్షల 44వేల కేసుల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. 10 రోజులవ్యవధిలోనే 17 లక్షల 59 వేల బీర్లు అమ్ముడుపోయాయట. మద్యం అమ్మకాల్లో ఉమ్మడి రంగారెడ్డి టాప్‌లో ఉండగా ఉమ్మడి కరీంనగర్, నల్లగొండ, వరంగల్ జిల్లాలు తర్వాతి మూడు స్థానాల్లో ఉన్నాయి.

# రాగల ఐదురోజులు వర్షాలు

## వాతావరణకేంద్రం హెచ్చరిక

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు అవకాశం ఉందని పేర్కొంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని.. వాయువ్య దిశగా కదులుతూ మరింత బలంగా మారుతుందని పేర్కొంది. మంగళవారం ఉదయం వరకు మధ్యబంగాళాఖాతం వరకు చేరుతుందని చెప్పింది. ఆ తర్వాత రెండురోజుల్లో మరింత ముందుకు కదులుతూ పశ్చిమ వాయువ దశగా కదులుతూ తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఏపీ తీరాలకు చేరే అవకాశం ఉందని వెల్లడించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలుపడుతాయని చెప్పింది. మంగళవారం నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, జనగాం, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

# ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు అవకాశాలు తక్కువ

## సాధారణస్థాయి వారితో పోటీ పడలేక పోతున్నారు

## వికాలాంగుల కోసం జాబ్ పోర్టల్ ప్రారంభించిన మంత్రి సీతక్క

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు అవకాశాలు తక్కువగా ఉన్నాయని.. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఇతర వర్గాల వారిలా ఫైట్ చేయాలంటే ఎన్నో అవరోధాలు ఎదురవుతున్నాయని, శారీరకంగా వచ్చే లోపం మన చేతిలో లేదని అన్నారు. పోషకాహార లోపం, ప్రమాదం వల్ల వికలాంగులుగా మారే ప్రమాదం వుందన్నారు. అందుకే వాళ్లకు ఉపాది అవకాశాలు కల్పించేందుకు ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌ను ప్రారంభించామని మంత్రి తెలిపారు. ప్రైవేటు ఉద్యోగాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు పాటించాలని, దివ్యాంగులు కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుంటే చాలని అన్నారు. సచివాలయంలో తెలంగాణ వికలాంగుల జాబ్ పోర్టల్‌ను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమ శాఖ డైరెక్టరేట్ హెల్ప్ లైన్‌లో పదిమందికి అపాయింట్మెంట్ ఆర్డర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, వికలాంగుల సహకార కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, దివ్యాంగులు, వయోవృద్ధులు, సాధికారత శాఖా జేడీ శైలజ, వికలాంగ సంఘాల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. వారి అర్హతను బట్టి ఉద్యోగాలు వస్తాయని, అందుకోసమే పోర్టల్‌లో అందుబాటులోకి తెచ్చామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. సంక్షేమ నిధుల నుంచి ఐదు శాతం దివ్యాంగులకు కేటాయిస్తున్నామని, ప్రైవేట్ ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రయత్నిస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు. గతంలో ఒక శాతం ఉంటే దాన్ని నాలుగు శాతానికి పెంచెందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు పాటిస్తామని చెప్పారు. సంక్షేమం, విద్యా, ఉద్యోగ రంగంలో దివ్యాంగులకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి వుందని స్పష్టం చేశారు. దివ్యాంగుల పరికరాల కోసం ఈ ఏడాది బ్జడెట్లో రూ. 50 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. దివ్యాంగులు అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. నేరుగా మాకే.. వారి సమస్యలను షేర్ చేయొచ్చునని, మెసేజ్ పాస్ చేస్తే చాలని.. వారి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.బ్యాక్ లాగ్ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని, చాల కాలంగా పెండింగ్‌లో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ ప్రక్రియ మొదలుపెట్టామని మంత్రి సీతక్క తెలిపారు. దివ్యాంగుల స్వయం ఉపాధి కోసం చేయూతనిస్తామని చెప్పారు. కాగా మహిళా శిశు సంక్షేమ డైరెక్టరేట్ కాల్ సెంటర్లో పదిమంది దివ్యాంగులకు మంత్రి సీతక్క అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ అందజేశారు.

# కొండా సురేఖ వ్యాఖ్యలపై కెటిఆర్ పరువు నష్టం

## పరువుకు భంగం కలిగించినందుకు కఠిన చర్యలు తీసుకోవాలి

## 18వ తేదీకి వాయిదా వేసిన నాంపల్లి కోర్టు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మీద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావాపై నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టులో సోమవారం విచారణ జరిగింది. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 18వ తేదీకి వాయిదా వేసింది. ఈ నెల 18న కేటీఆర్‌తో పాటు నలుగురు సాక్షులు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్ స్టేట్‌మెంట్లను కోర్టు రికార్డు చేయనుంది. తన పేరు ప్రతిష్టలకు భంగం కలిగించేలా మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో కేటీఆర్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ లబ్ది కోసం నిరాధారమైన ఆరోపణలు చేశారని అందులో పేర్కొన్నారు. బీఎన్ఎస్ సెక్షన్ 356 కింద క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ గతంలోనే లీగల్ నోటీసులు ఇచ్చారు. వారం రోజుల్లోగా బహిరంగ క్షమాపణ చెప్పాలని నోటీసుల్లో పేరొన్నారు. ఇచ్చిన గడువు ముగిసిన నేపథ్యంలో మంత్రిపై పరువు నష్టం దావా వేసినట్టు తెలిపారు. తాను ఐదోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, తొమ్మిదేండ్లకుపైగా రాష్ట్ర మంత్రిగా పనిచేశానని పిటిషన్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. ప్రస్తుతం సిరిసిల్ల నియోజక వర్గ ఎమ్మెల్యేగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగు తున్నానని తెలిపారు. రాష్ట్రానికి ప్రపంచ దేశాలనుంచి పెట్టుబడులు సాధించేందుకు రాష్ట్రం తరఫున విదేశాల్లో జరిగిన అనేక సమావేశాలకు హాజరయ్యానని తెలిపారు. రాష్ట్ర పురోగతికి అంకితభావంతో పనిచేసి పలు సంక్షేమ పథకాల అమలుకు కృషి చేసినట్టు చెప్పారు. ఈ క్రమంలో పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు సైతం అందుకున్నట్టు పిటిషన్‌లో పేర్కొన్నారు. అలాంటి తనపై మంత్రి సురేఖ నిరాధార ఆరోపణలు చేశారని, ఆమె వ్యాఖ్యలు తన పరువుకు భంగం కలిగించేవిగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు సంబంధించి మీడియాలో వచ్చిన వార్తలను, సోషల్ మీడియాలోని కథనాలను, పలు టీవీ ఛానల్లో వచ్చిన వార్తలను పెన్‌డ్రైవ్‌లో నిక్షిప్తంచేసి కోర్టుకు సమర్పించారు. పత్రికల్లో వచ్చిన క్లిపింగ్‌లను, ఫోటోలను పిటిషన్‌కు జోడించి దాఖలు చేశారు. కొండా సురేఖ గతంలో కూడా ఇలాంటి అడ్డగోలు వ్యాఖ్యలు చేసి, ఎన్నికల సంఘంతో చీవాట్లు తిన్న విషయాన్ని కూడా పిటిషన్‌లో ప్రస్తావించారు. తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలను రాజకీయపరమైన వ్యాఖ్యలుగా మాత్రమే కాకుండా ప్రణాళికబద్ధంగా చేసిన కుట్రగా చూడాలని కేటీఆర్ తన పిటిషన్‌లోవిజ్ఞప్తి చేశారు. సురేఖ చేసిన వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకొని, వాటి వెనుక ఉన్న నేరపూరిత దురుద్దేశాల పరిగణలోకి తీసుకొని, ఆమెకు చట్ట ప్రకారం శిక్ష వేయాలని కోర్టును కోరారు. కాగా అక్కినేని నాగచైతన్య, సమంత విడిపోవడానికి మాజీ మంత్రి కేటీఆర్ కారణమంటూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఎంతటి సంచలనాన్ని సృష్టించాయో అందరికీ తెలిసిందే. అంతేకాకుండా కేటీఆర్‌ను ఉద్దేశించి మంత్రి అనేక కామెంట్స్ కూడా చేశారు. ఈ క్రమంలో కొండా సురేఖ వ్యాఖ్యలపై కేటీఆర్ కోర్టును ఆశ్రయించారు.

# ఉక్కు పిడికిలితో సమాధానం చెప్తాం

## మంత్రి కొండా సురేఖ వార్నింగ్!

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మంత్రి కొండా సురేఖ వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. తాజాగా వరంగల్ జిల్లా గీసుకొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు వెళ్లి సిఐ కుర్చీలో కూర్చున్న ఘటనతో పాటు, తన అనుచరులను విడిపించుకోవాలని హుకుం చెలాయించిన సురేఖకు పరాభవం ఎదురైందని వరంగల్ జిల్లాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ఈ క్రమంలో తాజా పరిణామాలపై మంత్రి కొండా సురేఖ స్పందించారు.కాంగ్రెస్ కార్యకర్తలు కొండ అనుచరులను అణచివేయాలని చూస్తే ఊరుకోబోమని ఉక్కు పిడికిలితో సమాధానం చెబుతామని రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఒక ప్రకటనలో హెచ్చరించారు. నిన్న రాత్రి గీసుకొండ పోలీస్ స్టేషన్ కు తన రాకను ఉద్దేశించి కొందరు వ్యక్తులు చేస్తున్న దుష్ప్రచారాన్ని కొండా సురేఖ ఖండించారు. గీసుకొండ పోలీస్ స్టేషన్లో ఏదో జరిగిందని తప్పుగా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.కొండ కుటుంబం అంటే గిట్టని కొందరు వ్యక్తులు నీతిమాలిన పనులు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని ప్రాణప్రదంగా భావించే తమ పైన బురద చల్లడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నించారు. తన అనుచరులను గీసుకొండ పోలీస్ స్టేషన్లో నిర్బంధించారని, తెలిసి అక్కడికి వెళ్లానని ఇందులో తప్పేముందో చెప్పాలని ప్రశ్నించారు. ఏం జరిగిందో తెలుసుకోవడానికి స్టేషన్ కు వెళ్లానని చెప్పిన కొండా సురేఖ అంతకుమించి అక్కడ ఏమీ జరగలేదని వివరించారు. తమ అనుచరులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. కాగా మంత్రి కొండా సురేఖ వర్సెస్ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుంది. దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఫోటో పెట్టలేదని, ధర్మారం గ్రామంలోరేవూరి ఫ్లెక్సీలను చించి వేశారని రేవూరి వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవూరి ప్రకాష్ రెడ్డి వర్గీయులకు కొండా వర్గీయులకు మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో రేవూరి ప్రకాష్ రెడ్డి వర్గీయులపై కొండా వర్గీయులు దాడి చెయ్యటంతో, బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు దాడికి పాల్పడిన కొండా సురేఖ వర్గీయులను ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. గీసుకొండ పోలీస్ స్టేషన్ లో వీరిపైన కేసు నమోదు అయ్యింది. దీంతో కొండా వర్గీయులు ధర్మారం ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తా రోకో చేశారు. ఇక తన అనుచరుల అరెస్ట్ తో హుటాహుటిన నిన్న రాత్రి గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వెళ్ళిన మంత్రి కొండా సురేఖ అకారణంగా అరెస్ట్ చేసిన తమ అనుచరులను విడుదల చెయ్యాలని పోలీసులను కోరారు. గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వెళ్ళిన మంత్రి కొండా సురేఖ సీఐ సీట్లో కూర్చోవటం కూడా మరో వివాదంగా మారింది. కొండా సురేఖ గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వెళ్ళిన క్రమంలో హుటాహుటిన సీపీ అంబర్ కిషోర్ ఝూ కూడా గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వెళ్లి కొండా సురేఖతో మాట్లాడారు. తమ వారిపైన దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో సీపీ చర్యలు తీసుకుంటామని చెప్పటంతో సురేఖ శాంతించారు. అయితే కొండా సురేఖ తన అనుచరులను విడుదల చెయ్యాలని చెప్పినప్పటికీ వారిమీద నమోదైన కేసుల నేపథ్యంలో పోలీసులు వారిని విడిచిపెట్టలేదు.

# తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు

## మూసీ ఉనికినే దెబ్బతీసేలా రాడార్ సెంటర్

## ఇక మూసీ సుందరీకరణలో అర్థం లేదు

## వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ ఏర్పాటుపై కెటిఆర్ ఆగ్రహం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

వికారాబాద్ జిల్లా దామగుండంలో వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు చేయడంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో దీనిని రాకుండా చూశామని అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో నేవీకి సంబంధించిన వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ నిర్మాణం ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఓ వైపు మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్ పేరుతో లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెబుతూనే మరోవైపు మూసీ నదిని పూర్తిగా ప్రమాదంలో పడేసే రాడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపడమేమిటని కేటీఆర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇదెక్కడి ద్వంద్వ వైఖరంటూ రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఏం ప్రయోజనాలు ఆశించి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15వ తేదీన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తుండటాన్ని బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. రామగుండంలో రాడార్ ఏర్పాటు కారణంగా పర్యావరణానికి తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని కేటీఆర్ చెప్పారు. దాదాపు 2900 ఎకరాల అటవీ భూభాగంతో పాటు 12 లక్షల చెట్లను నరికివేసి ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టనున్నారన్నారు. జనవాసాలే లేని చోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని ఎందుకు తెలంగాణలో నిర్మిస్తున్నారో చెప్పాలన్నారు. మాట్లాడితే మూసీ పరిరక్షణ అని చెబుతున్న ముఖ్యమంత్రి మూసీనే ప్రమాదంలో పెట్టే ఈ ప్రాజెక్టుకు ఎందుకు అంగీకారం తెలిపారో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేళ్ల సమయంలో ఎంత ఒత్తిడి తెచ్చినప్పటికీ తమ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అంగీకారం తెలపలేదని కేటీఆర్ గుర్తు చేశారు. దేశంలోనే అటవీ సామర్థ్యాన్ని పెంచేందుకు హరితహారం చేపట్టి అటవీ విస్తీర్ణాన్ని బీఆర్ఎస్ సర్కార్ పెంచిందన్నారు. అలాంటిది రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు 2900 ఎకరాల అటవీ భూభాగాన్ని నాశనం చేసేలా చర్యలు చేపట్టడమేమిటని కేటీఆర్ ప్రశ్నించారు. ంగానది జన్మస్థానం గంగోత్రి వద్ద 150 కిలోమీటర్ల పరిధిని కేంద్రం ఎకో సెన్సిటివ్ జోన్‌గా ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. గంగోత్రికి ఒక న్యాయం, మా మూసీ నదికి మరో న్యాయమా అంటూ నిలదీశారు. దామగుండంలో ఏర్పాటు చేస్తున్న రాడార్ కేంద్రం వికారాబాద్ అడవుల్లోనే మూసీ జన్మస్థానంలోనే ఉందన్నారు. నది పుట్టిన ప్రాంతాన్ని 'ఎకో సెన్సిటివ్ జోన్'గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నేవీ రాడార్ ఏర్పాటుతో మూసీ నది అంతర్ధానం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 'సోర్స్ అఫ్ ద రివర్'పై ఇది గొడ్డలి పెట్టని చెప్పారు. మూసీ నది పురుడు పోసుకున్న చోట 12 లక్షల చెట్ల నరికివేతతో కోలుకోలేని అనర్థం జరుగుతుందన్నారు. పర్యావరణ సమతుల్యతకు పెను ప్రమాదాన్ని సృష్టించే ఈ ప్రాజెక్ట్‌ను విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాడార్ కేంద్రానికి వ్యతిరేకంగా పర్యావరణ వేత్తలతో కలిసి బీఆర్ఎస్ పోరాటం.. ÷ూసీ నదిని ఫణంగా పెట్టేందుకు సహకరిస్తూ మరో వైపు మూసీ పరిరక్షణ అంటూ ముఖ్యమంత్రి డ్రామాలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మూసీ పరిరక్షణపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాడార్ నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లో అంగీకారం తెలిపేది కాదన్నారు. మూసీ పేరుతో వేల కోట్ల దోపిడీ చేయాలన్న ఆలోచనే తప్ప నిజంగా నది పరిరక్షణపై ఈ ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు.

# గంటల వ్యవధిలోనే సమస్య పరిష్కరించిన వరంగల్ కమిషనరేట్ పోలీసులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

దేశాయిపేటలో శనివారం దసరా రోజు రాత్రిపూట గుర్తుతెలియని దుండగులు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుర్ఘటనలో వెంటనే స్పందించి నిందితులను గుర్తించినట్లు తెలిపిన పోలీసులకు స్థానిక వాసులు సామాజిక సేవకులు ప్రజా సంఘాలు హర్షం వ్యక్తం చేశారు. సంఘటన జరిగిన గంటల్లోపే నిందితులను గుర్తించినట్లు తెలిపి అదే స్థానంలో విగ్రహాన్ని పునః ప్రతిష్టించి ప్రజలచే శభాష్ అనిపించుకున్నారు. వరంగల్ కమిషనరేట్ పోలీసులు ఏసిపి నందిరాం నాయక్ ఆధ్వర్యంలో సిఐ సుకుర్ ఎస్సై వెంకన్న ఇతర పోలీస్ సిబ్బంది తో కలిసి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సంఘటన స్థలానికి చేరుకొని వెంటనే విగ్రహాన్ని పునప్రతిష్టించి స్థానికంగా నెలకొన్న అలజడులు తొలగించిన వరంగల్ కమిషనరేట్ పోలీసులు ఎసిపి మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు పాల్పడిన వారిని చట్ట పరంగా శిక్షిస్తామని ఎంతటి వారినైనా వదిలేది లేదని తమకు సహకరించిన స్థానికులకు ప్రజా సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇన్స్పెక్టర్ సుకూరు



మాట్లాడుతూ మహనీయుల పై ఇటువంటి చర్యలు మంచిది కాదన్నారు. చట్ట పరిధిలో నిందితులకు శిక్షలు తప్పకుండా ఉంటాయని అన్నారు. సందర్భంగా బీసీ చేసి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునరి శేషు మాట్లాడుతూ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో ఇటువంటి చర్యలు లేకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ సందర్భంగా వెంటనే స్పందించి విగ్రహాన్ని పునర్ ప్రతిష్టించిన



పోలీసు వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటి కన్వీనర్ సామాజికవేత్త డాక్టర్ పాలడుగుల సురేందర్ బీఎస్పీ నాయకులు అనిల్ కుమార్ గాయని రవీందర్ కుల వివక్ష పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ ఆరూరి కుమార్ సిపిఎం నాయకుడు బషీర్ ఎల్ల స్వామి రాజు జన్ను అనిల్,ప్రసాద్,నట్టే నారాయణ,జూలూరి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంట... మంత్రి సురేఖ

**వరంగల్, అక్షిత బ్యూరో:**



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అనుచరుల పై అణచివేత చర్యలకు పాల్పడితే ఉక్కు పిడికిలితో సమాధానం చెప్తాను మంత్రి కొండా సురేఖగీసుకొండలో పోలీస్ స్టేషన్ కు తన రాకను ఉద్దేశించి కొందరు వ్యక్తులు చేస్తున్న దుష్ప్రచారాన్ని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ ఖండించారు. అవి కొండా కుటుంబం అంటే గిట్టని కొందరు వ్యక్తులు చేస్తున్న నీతిమాలిన పనులని మంత్రి తేల్చి చెప్పారు. కాంగ్రెస్ పార్టీని ప్రాణపదంగా ప్రేమిస్తూ, కొండా కుటుంబం పై బురదజల్లే వ్యవహారాలను ఎక్కడికక్కడ ఎండగడుతున్న తన అనుయాయులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. " కాంగ్రెస్ పార్టీ నా కుటుంబం వంటిది. కొందరు పార్టీ కార్యకర్తలు, మా అనుచరులను గీసుకొండ పోలీసు స్టేషన్ లో నిర్బంధించారని తెలిసి నేను పోలీస్ స్టేషన్ కు వెళ్ళాను. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అనుచరులను నిర్బంధించడానికి దారితీసిన కారణాలను పోలీసుల నుంచి తెలుసుకున్నాను. నేను పోలీస్ స్టేషన్ కు రావడంతో నా పై అభిమానంతో అక్కడికి పార్టీ కార్యకర్తలు, అనుచరగణం పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అంతకుమించి అక్కడ ఏం జరగలేదు. ఈ విషయంపై కొంతమంది వ్యక్తులు కావాలని దురుద్దేశపూర్వకంగా అనవసర రాద్ధాంతం చేయడం సరికాదు " అని మంత్రి సురేఖ అన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం, తన కోసం అహరహం శ్రమిస్తున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. తన అనుచరులకు ఏ చిన్న సమస్య ఎదురైనా ఉక్కు పిడికిలితో పోరాడుతానని మంత్రి కొండా సురేఖ మరోసారి తేల్చి చెప్పారు.

# ప్రతి క్వింటాల్ కు రూ.500 బోనస్...



**నంగునూర్, అక్షిత ప్రతినిధి**

48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు సన్నాల పేరిట జరిగే గోల్?మాల్? కు కట్టడి ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. సోమవారం పాలమాకుల గ్రామం లో గ్రామా సమాఖ్య మహిళా సంఘం నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలం లోని అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేలా సంబందించిన అధికారులుచూడలన్నరు. ఇప్పటికే రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ సీజన్ నుంచే సన్నాలకు కొనుగోలు రేటు కంటే అదనంగా ఒక్కో క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని గుర్తు చేశారు. ఈసారి 48 గంటల్లోపే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు.ఇప్పటికే గుర్తించిన కేంద్రాలు కాకుండా ఎక్కడైనా అదనంగా కొనుగోలు కేంద్రం అవసరము రైతులు కోరితే తక్షణమే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి కొత్త కేంద్రలు ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాలు,సన్న వడ్లుకు నిర్దేశించిన రకాలను ధ్రువీకరించే యంత్రాలు, సిబ్బందిని అన్ని కేంద్రాల్లో అందుబాటులో ఉంచలన్నారు. సన్న వడ్ల సేకరణలో అప్రమత్తంగా లేకపోతే గోల్?మాల్? జరిగే ప్రమాదముందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పేట శంకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య,మాజీ మార్కెట్ కమీటి చైర్మన్ రాగుల సారయ్య, మాజీ సర్పంచ్ పంగ కుమార్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు భాస్వరాజు రాములు, అప్పలచెరువు నాగరాజు పల్లి గ్రామల అధ్యక్షులు, ఏపీఎం మహిపాల్,సీసీ పంలింగం, పంచాయతీ కార్దర్శి అనిత, మహిళ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ కాల్వ కట్టలను పట్టించుకోని ఎన్ఎస్పి అధికారులు , లస్కర్లు





**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలోని సాగర్ ఎడమ కాలువ కింద ఉన్నటువంటి బుగ్గ మాదారం మేజర్ కింద నీటిపారుదల కోసం ఏర్పాటు చేసినటువంటి ఎన్ ఎస్పీ కాలువ పూర్తిగా దారి పొడవునా కంపచెట్లతో నిండి ఉండటం దారి మార్గం గుండా ప్రయాణించాలంటే రైతులు భయపడుతున్నారు . ఈ మార్గం గుండా మాదారం మరియు చింతలపాలెం మేళ్లచెరువు రైతులకు పోవుటకు అనుకూలంగా ఉన్నటువంటి దారి గత కొద్ది రోజుల క్రితం ఒక రైతు బైకుపై ఈ మార్గం గుండా వెళుతున్నప్పుడు కంపచెట్లు తగలడం వల్ల కంటిచూపు కనబడకుండా పోయేలా ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ఎన్ఎస్పి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన అసలు పట్టించుకోవటం లేదని ఎన్ఎస్పి అధికారి ఏఈ శ్రీనివాస్ కి ఎన్ని సార్లు ఫోన్ చేసినా ఫోన్ కూడా లిఫ్ట్ చేయడం లేదని వారి నుంచి ఎలాంటి స్పందన లేదని అదేవిధంగా కాలువలపై ప్రభుత్వం వారు నియమించినటు వంటి లస్కర్లు అక్కడికి వచ్చి ఫోటోలు దిగటం రోజు పనిచేసినట్టుగా హాజరు వేసుకొని పోవడం తప్ప విధులు అసలు నిర్వర్తించడం లేదని పైగా వారిని అడిగితే పోయిన సంవత్సరమే నరికామని చెట్లు ఈ సంవత్సరం నరకడం లేదని నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారు . నిర్లక్ష్యపు అధికారు లపై ఉన్నత అధికారులు స్పందించి కంపచెట్లను వెంటనే తొలగించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# లక్ష్యం సాధించేంత వరకు యువత విశ్రమించవద్దు

**- రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు గంగుల రాంరెడ్డి**



**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**

తాము అనుకున్న లక్ష్యం చేరుకునే వరకు యువత విశ్రమించకూడదు అని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు గంగుల రాంరెడ్డి అన్నారు.రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సుర్వి పద్మ కిష్టయ్య కుమార్తె సుర్వి శ్రీలేఖ ఇరిగేషన్ డిపార్టెంట్లో ఏఏఈగా, ముత్యాల రాణి లింగయ్య ల కుమార్తె ముత్యాల నవ్య ఇటీవల ఆరోగ్య శాఖలో స్టాఫ్ నర్స్ గా ఉద్యోగం సాధించారు . వీరితో పాటు ఉద్యోగ విరమణ పొందిన భోగోజు భాస్కరా చారిని ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి, సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రయత్నం చేయకుండా ఏది మన సొంతం కాదన్నారు. తమ లక్ష్యం సాధించే వరకు రాజీ లేకుండా కృషి చేస్తే యువత ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. అంకిత భావంతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ గౌరవ సలహాదారులు నోముల నర్సయ్య, నాగటి సోములు, ప్రధాన కార్యదర్శి నోముల యాదగిరి,కోశాధికారి సుర్వి శ్రీనివాస్, నాగటి ఉపేందర్ ఆవుల ఎల్లయ్య, ముత్యాల రవి, దొంతరబోయిన దైవాదీనం, వెంకటేశం, ఆవుల విష్ణు, ముత్యాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్మెట సిఐ ని కలిసిన: వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన నిడిగొండ నరేష్ కుమార్ వాసవి చైర్మన్ ఆదేశాల మేరకు... వాస్విక్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి నర్మెట్ట సర్కిల్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ అబ్బయ్య (అభయ్) గారిని మర్యాదపూర్వకంగా కలిసి...శాలువాతో సత్కరించి పలు అంశాల పై చర్చించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో యువత చెడు అలవాట్లకు బానిసలు అవుతున్నారు. గంజాయి మత్తు పనియలకి అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వారికి సరైన అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి సరైన మార్గంలో నడిపించేలా కృషి చేద్దాం అని చర్చించడం జరిగిందన్నారు. సి ఐ నీ కలిసిన వారిలో నూకల నర్సిరెడ్డి, కొల్ల శరత్ రెడ్డి, శివరాత్రి రాజనర్సయ్య తదితరులు ఉన్నారు.

# వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవిని భక్తులు ఆదివారం సంప్రదాయంగా గంగా ఒడికి సాగనంపారు. రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో శ్రీ హనుమాన్ అసోసియేషన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభయాత్రలో ప్రత్యేక డీజే పాటలు, యువతీ యువకులు ఆటపాటలు, కోలాటాలు, చెక్క భజన ఆకట్టుకున్నాయి. అంతకు ముందు అమ్మవారి చీరెలు, ఇతర సామగ్రిని వేలం వేయగా భక్తులు పోటీ పడ్డారు.



# సబ్సిడీ గొర్రెలెక్కడ?

- గొర్రెల బిల్లులు ఇవ్వడంలో,గోల్ మాల్...
- అడిగి అడిగి గొల్ల కురుమల గొంతుఎండి పోయే
- ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోయే..
- గొర్రెల యూనిట్లు ఇస్తారా! ఇవ్వరా...?
- గొర్రెల కోసం ఎదురుచూస్తున్న గొల్ల కురుమలు

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**

ఆర్మూర్,గొర్రెల కాపరుల సంక్షేమం కోసం గత ప్రభుత్వం 2017లో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కురుమ యాదవ కులాలు అభివృద్ధి చెందడం కోసం గొర్రెల యూనిట్ల పంపిణీ పథకం ప్రారంభించింది.యూనిట్ ధరరూ.1.25 లక్షలుగా నిర్ణయించి,లబ్దిదారుడి వాటాగా రూ.31,250 చెల్లిస్తే మిగిలినది సబ్సిడీ గా ప్రభుత్వం భరించి గొర్రెలను పంపిణీ చేశారు. ఒక్కో యూనిట్లో 20 మేలుజాతి గొర్రెలు,ఒక పొట్టేలును అందించారు.తొలి విడతలో కొంత మంది లబ్ధిదారులకు యూనిట్లు మంజూరయ్యాయి. గొర్లను పంపిణీ చేశారు. 2021లో చెపట్టిన రెండో విడతలో జిల్లాలో 10,331 మందికి గొర్రెల యూనిట్లను మంజూరు చేయడానికి ఎంపిక చేశారు.ఈ విడతలో యూనిట్ ధరను రూ.1.75 లక్షలకు పెంచి, లబ్ధిదారుడి వాటాగా రూ.43,750 వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈమేరకు లబ్ధిదారుల వాటా మొత్తాన్ని డీడీల రూపంలో ప్రభుత్వ యంత్రాంగం తీసుకున్నది. ఇలా 5,290 మంది లబ్ధిదారులు గొర్రెల యూనిట్ల కోసం తమ వాటా డబ్బులను చెల్లించారు. కానీ, మూడేళ్లలో వీరిలో కొందరికి మాత్రమే గొర్రెల యూనిట్లను మంజూరు చేశారు. మిగిలిన మందికి గొర్రెలు ఇవ్వలేదు కొత్తగా వచ్చిన ప్రభుత్వం గొర్రెల యూనిట్ల పథకంను కొనసాగించకూడదని నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది.లబ్ధిదారుల వాటా డబ్బులు తిరిగి ఇచ్చేయాలని సూచించినట్టు తెలిసింది ఆ యూనిట్ల డబ్బులు ఇంతవరకు తిరిగి రాలేదు వాటా డబ్బులు తిరిగి వస్తాయో రావో అని గొల్ల కురుమలు అయోమయం లో ఉన్నట్లు సమాచారం

**గొర్రెల యూనిట్లో గోల్మాల్ జరిగిందా**

ఆర్మూర్ ప్రాంతంలో గొల్ల కురుమలకు యాదవులకు జీవనాధారమైన గొర్రెలు మేకలు పెంచి వాటితోటే బతుకును వెళ్లదీస్తారు. అలాంటి యాదవులు కురుమలు పైకి రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన పథకం గొర్రెల యూనిట్, ఆ పథకం మధ్యలోనే ఆగిపోవడంతో లబ్ధిదారులు ప్రభుత్వానికి కట్టిన వాటా తిరిగి రాలేదు, గొర్రెలయూనిట్ రాలేదు వాటా రాలేదు అయోమయంలో ఉన్న యాదవ కురుమ లబ్ధిదారులు అయితే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మా యాదవ గొల్ల కురుమలను ఆదుకోవాలని గొర్రెల యూనిట్లైనా ఇవ్వాలని






లేకుంటే వాటా కింద కట్టిన డబ్బులై నా ఇవ్వాలని మొరపెట్టుకుంటున్నారు. గొర్రెల యూనిట్ల బిల్లులు ఇవ్వడంలో అధికారులు కొద్దిగా చేతివాటం ప్రదర్శించారని విమర్శలు అయితే వినిపిస్తున్నాయి గొర్రెల యూనిట్లో గోల్మాల్ జరిగిందనే ప్రచారం అయితే వినిపిస్తోంది యూనిట్లైనా వాటా డబ్బులు అయినా ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కురుమ యాదవ లబ్ధిదారులు కోరుతున్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం...!

## అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రజల అందించిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తెలిపారు.సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయం మీటింగ్ హాల్ లో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 17దరఖాస్తులను స్వీకరించారు.జనగామ మున్సిపల్ పరిధిలోని సాయి నగర్ కు చెందిన అల్ల అనిత తాను ఒంటరిగా జీవిస్తున్నానని, అంత్యోదయ కార్డు మంజూరు చేయాలని దరఖాస్తు అందించారు.అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ కి చెందిన నర్సోజి తన దరఖాస్తు అందిస్తూ, నిరుపేద కుటుంబానికి చెందిన వాడినని తనకు తెల్ల కార్డు మంజూరు చేయాలని, పెన్షన్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు గిర్నిగడ్డకు చెందిన నిరుపేదలు ఆర్. కోటేశ్వర్, ఆర్. భాస్కర్ లు తాము రేకుల ఇంటిలో నివసిస్తున్నామని, ఇంటిపైన చింత చెట్టు కొమ్మలు ఉండటంతో కోతులు ఇబ్బందికి గురి చేస్తున్నాయని, తమ సమస్యను పరిష్కరించాల్సిందిగా దరఖాస్తు అందించారు.పట్టణంలోని మున్సిపల్ రోడ్డులో నివసిస్తున్న దివ్యాంగుడు పత్తిపాక దినేష్ తనకు 45 శాతం వికలాంగత్వంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని జీవనోపాధికి పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు ఇచ్చారు.అలాగే సాయి నగర్ కి చెందిన ఒంటరి మహిళ బండి లక్ష్మి తాను దరఖాస్తు అందిస్తూ తనకు భర్త లేకపోవడంతో ఒంటరిగా జీవిస్తున్నానని పెన్షన్ మంజూరుకు దరఖాస్తు చేసుకున్నారు.కుక్కల బెడద ఎక్కువగా ఉందని చర్యలు తీసుకోవాలంటూ పలువురు దరఖాస్తులు అందించారు.ప్రజల నుండి వచ్చిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు జారీ చేస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ గ్రీవెన్స్ డే లో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జడ్పీ సీఈవో సరిత, డి ఆర్ డి ఓ వసంత, జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# 'బాటిల్' గరళం

మనం నిత్యావసర వస్తువు కన్నా మిన్నగా వినియోగించే నీళ్ల సీసా మన ఆరోగ్యాన్ని హరిస్తుందని, పర్యావరణానికి అనర్థం కలిగిస్తుందని తెలిస్తే కాళ్ల కింద భూమి ఒక్కసారిగా కంపించినట్లే ఉంటుంది. చిన్న పెద్ద, పిల్ల ముసలి అనునిత్యం ఉపయోగించే ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు మోసుకొచ్చిన పెను ఉత్పాతాన్ని విడమర్చి యావత్ ప్రపంచాన్నీ ఉలికిపాటుకు గురి చేసింది బ్రిటీష్ మెడికల్ జర్నల్ అధ్యయనం. ప్రపంచ వ్యాప్తంగా నిమిషానికి పది లక్షల ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల అమ్మకం జరుగుతోందని స్టడీ రిపోర్టు వెల్లడించింది. ఇది వ్యాపార టర్నోవర్ సంబంధిత లెక్క. ఒక వాటర్ బాటిల్‌లో మూడు లక్షల



వరకు మైక్రో ప్లాస్టిక్ కణాలు ఉంటాయన్న కఠోర వాస్తవం కలవరపాటుకు గురి చేస్తుంది. మైక్రో ప్లాస్టిక్ కణాలు అనేక వ్యాధులకు కారకాలని వైద్య శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. వాటర్ బాటిల్ నీటిలో అత్యంత ప్రమాదకరమైన మైక్రో ప్లాస్టిక్‌లు, బిపిఎ వంటి రసాయనాలు విడుదలవుతూ ఉంటాయి. వీటిలో 90 శాతం నానో ప్లాస్టిక్ కణాలే. ఇవి మనుషుల్లో పునరుత్పత్తి హార్మోన్లు, థైరాయిడ్ హార్మోన్లు, రోగనిరోధక శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతాయి. రక్తపోటు, గుండె, మధుమేహం, ఊబకాయంతో పాటు మానవ అవయవాలపై దాడి చేస్తాయి. అనాదిగా పంచ భూతాల్లో ఒకటిగా, ప్రాణాధారంగా భావించే నీరే గరళం కావడం ఆందోళన కలిగించే విషయం.ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు పర్యావరణానికి, జీవకోటికి కలిగించే ఆపద అంతా ఇంతా కాదని బ్రిటీష్ మెడికల్ జర్నల్ పేర్కొంది. అమ్మకం

**జరుగుతున్న బాటిళ్లల్లో కేవలం 30 శాతమే రీసైక్లింగ్ అవుతుండగా, మిగతా 70 శాతం బాటిళ్లూ భూమిలో, నీటిలో, ప్రకృతిలో కలిసి పోతున్నాయి.**

ప్లాస్టిక్ కణం నశించడానికి ఏళ్ల సంవత్సరాలు పడుతుందన్నది శాస్త్రవేత్తల హెచ్చరిక. ఈ లెక్కన వాటర్ బాటిళ్లు పర్యావరణానికి కలిగించే నష్టం ఊహించడానికి భయమేస్తుంది. మరో భయంకర నిజమేంటంటే ప్లాస్టిక్ బాటిల్స్ 600 మిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్‌ను విడుదల చేస్తున్నాయి. భూమి మీద కార్బన్ డయాక్సైడ్ మోతాదు ఎక్కువైతే మనుషులు, జీవరాశి బతకగలుగుతుందా? ప్రపంచ వ్యాప్తంగా నీటి సంరక్షణ మీద చర్చ జరుగుతోంది. నీటిని కాపాడుకోకపోతే భవిష్యత్తు ఉండదని ప్రమాద ఘంటికలు మోగిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఒక వాటర్ బాటిల్‌ను నింపడానికి 1.39 లీటర్లు వృధా అవుతున్నాయన్న నిజం నీటి సంరక్షణ యజ్ఞానికి గండి కొడుతుంది. సముద్ర కాలుష్యానికి మొదటి కారణం ప్లాస్టిక్ వ్యర్థాలు కాగా రెండవ కారణం ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్. దీన్నిబట్టి వాటి ప్రమాదం తెలుస్తూనే ఉంది.ప్రజలకు రక్షిత తాగునీటిని ప్రభుత్వాలు అందించకపోవడం వల్లనే ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు పుట్టుకొచ్చాయని బ్రిటీష్ మెడికల్ జర్నల్ అధ్యయనం కుండబద్దలు కొట్టింది. కుళాయి నీళ్లపై నమ్మకం లేకనే విరివిగా వాటర్ బాటిళ్లు వాడుతున్నారనీ తెలిపింది. పెట్టుబడిదారీ వ్యవస్థ, నయా-ఉదారవాద విధానాలు ప్రతిదాన్నీ మార్కెట్ చేస్తాయి. అపరిమిత లాభాలు, విచ్చలవిడి దోపిడీయే వాటి లక్ష్యం. ఆ వ్యవస్థను, విధానాలను పుణికిపుచ్చుకున్న పాలకులు తమ ప్రజలకు రక్షిత తాగునీటిని ఎందుకు అందిస్తారు? భారత్ వంటి పేద దేశంలో నీటిని అనివార్యంగా కొనుక్కోవాల్సిన అగత్యాన్ని సృష్టించారు. ఆ పూర్వరంగంలోనే కార్పొరేట్ కంపెనీల నీటి వ్యాపారం దేశాంతరాలు దాటుకొని దేదీప్యమానంగా వెలిగిపోతోంది. నీటి మార్కెట్‌లో బహుళజాతి సంస్థలు స్వైర విహారం చేస్తున్నాయి. ఆ సంస్థలకు ప్రభుత్వాలు రెడ్ కార్పెట్ పర్చి అన్ని విధాలా తోడ్పాటునిస్తున్నాయి. రైతులకు సాగునీరు ఇవ్వకపోయినా కార్పొరేట్ కంపెనీలకు మాత్రం రిజర్వాయర్లు, కాల్వల నుంచి నీటిని సరఫరా చేస్తున్నాయి. పలు అంటు వ్యాధులకు, కిడ్నీ రోగాలకు, క్యాన్సర్లకు నీటి కాలుష్యం కూడా ఒక కారణం. రక్షిత తాగునీటిని ప్రభుత్వాలు ప్రజలకు అందిస్తే ప్రజల ఆరోగ్యానికి అదే పెద్ద ఉపకారం. పర్యావరణ కాలుష్యాన్ని, వాతావరణ మార్పులను, భూతాపాన్ని కొంతైనా తగ్గించేందుకు పరిష్కారం అదే. వాతావరణ మార్పులపై గొంతు చించుకునే పెట్టుబడిదారి దేశాలు ప్రజల రక్షిత తాగునీటిపై, కాలుష్య నివారణపై దృష్టి సారించాల్సిన అనివార్యతను బ్రిటీష్ మెడికల్ జర్నల్ చాటుతోంది.

## కలుషిత నీటితో ఇద్దరి ప్రాణాలు పోవడం బాధాకరం

### ఆందోల్ అలయ్ బలయ్‌లో మాజీమంత్రి హరీష్ రావు

**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

సంగారెడ్డిలో కలుషిత నీటితో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అందోల్‌లో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విజయరామరాజు, అల్లం నవాజ్ రెడ్డి వంటి ముఖ్య నాయకులను కోల్పోవడం నిజంగా ఎంతో బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పార్టీకి చేసిన సేవలను ఎప్పటికీ మర్చిపోమంటూ వారికి నివాళుర్పించారు. అలయ్ బలయ్ పండుగ మన తెలంగాణ ఉద్యమంలో ఎంతో స్ఫూర్తిని నింపిందన్నారు. పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి, ప్రకృతిని పూజించే పండుగలు మన ఆత్మగౌరవానికి ప్రతీకలన్నారు. అన్ని కులాల వారు కలిసి బతుకమ్మ పండగను పంచుకోవడం, గ్రామాలు అంతా జమ్మి పెట్టుకుని అలయ్ బలయ్ చేసుకోవడం నిజంగా మన సంప్రదాయమన్నారు. కేసీఆర్ పాలనలో ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కావని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంగారెడ్డి లో కలుషిత నీటితో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. మిషన్ భగీరథ ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం సురక్షిత నీళ్లు అందించిందని.. కానీ, ఇప్పుడు ఆ పని కూడా సరిగా చేయడంలేదని ఆరోపించారు. రైతుబంధు లేదని.. బతుకమ్మ చీరెలు లేవని.. రుణమాఫీ కూడా జరుగలేదన్నారు. డిసెంబర్ 9, పంద్రాగస్టు కూడా ముగిసిందని.. ఇంకా రుణమాఫీ కాలేదన్నారు. మంత్రులు డిసెంబర్ 9కి రుణమాఫీ చేస్తామని చెబుతున్నారని.. కానీ, ఏడాది కాలం గడిచినా అమలు చేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ చేసింది జమ్మి పూజ కాదు.. రాబోయే పోరాటానికి హరీశ్‌రావు ఆయుధ పూజ చేశారు అని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. రాదనుకున్న తెలంగాణనే సాధించాం.. వచ్చిన తెలంగాణను కాపాడుకునేందుకు అందరం కలిసికట్టుగా పోరాటం చేయాలని రసమయి పిలుపునిచ్చారు. నా చిన్నతనం అంతా జోగిపేటలోనే సాగింది. స్థానికులతో ఆత్మీయ సంబంధాలు ఉన్నాయి. ఎంతో తిప్పలువడి తెలంగాణ సాధించుకున్నాం. ఇవాళ ఉద్యమ రోజులు మళ్లీ గుర్తుకు వస్తున్నాయి. బతుకమ్మ పండుగకు కేసీఆర్ బతుకమ్మ చీరలు పంపిణీ చేసేవారు. గత పదేండ్లలో దసరా, బతుకమ్మ పండుగలను గొప్పగా నిర్వహించుకున్నాం. ఇవాళ ఆ రోజుల్లేవు. ఈ ఏడాది బతుకమ్మ చీరలు ఇవ్వలేదు. ఇప్పుడు వాళ్లే కట్టుకుంటున్నారని కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి రసమయి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అలయ్ బలయ్ సందర్భంగా ఇవాళ జరిగింది జమ్మి చెట్టుకు పూజ కాదు. తెలంగాణ సాయుధ పోరాటానికి హరీశ్‌రావు ఆయుధ పూజ చేసిండు. ఈ ఆయుధాలను మళ్లా పట్టుకుందాం.. విడిచిపెట్టేది లేదు. రాదనుకున్న తెలంగాణనే సాధించాం. వచ్చిన తెలంగాణ కోసం కొట్లాడాలి. ఈ ఒక్క ఊరిలోనే దుఃఖం లేదు.. అన్ని ఊర్లలో ప్రజలు దుఃఖంతో ఉన్నారు. తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. ఎవరితోనైతే కొట్లాడి తెలంగాణను



సాధించామో.. ఇప్పుడు వాన్ని వెళ్లగొట్టే వరకు ఒక్కటిగా నిలబడాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. భూమి సూర్యుని చుట్టు తిరుగుతున్నట్టు.. హరీశ్‌రావు తెలంగాణ చుట్టు తిరుగుతున్నాడని రసమయి బాలకిషన్ పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పాలన





### తక్కువ కాలంలోనే అప్రతిష్ట మూటకట్టుకున్న రేవంత్

### మూసీ పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతున్నారు

### నవంబర్ 1నుంచి బిజెపి ఉద్యమబాటు పడుతుంది

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**వరంగల్, అక్షిత ప్రతినిధి :**

నవంబర్ 1 నుంచి బీజేపీ ఉద్యమ బాట పట్టనుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత 10 సంవత్సరాల పాలనలో గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాయని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబ పాలనలో రాష్ట్రం వెనుకబడిందన్నారు. రాష్ట్రంలో ఎలాంటి సంక్షేమ సరిగా పథకాలు అమలు కాలేదని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ తరహాలోనే వ్యవహరిస్తుందని కేంద్ర మంత్రి విమర్శించారు. ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 2014 లో బీజేపీ సభ్యత్వ సేకరణ తర్వాత 2024 లో చేస్తున్నామన్నారు. సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశానికి హాజరైన మంత్రి మాట్లాడారు. నూతనంగా గ్రామీణ మండల జిల్లా వ్యాప్తంగా నూతన కమిటీ సేకరణ ఏర్పాటు చేస్తామన్నారు.పేదలకు ఇళ్లు కట్టకుండా పేదల ఇళ్లను కూల్చేన్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీదన్నారు. అతి తక్కువ సమయంలో ప్రజల వ్యతిరేకతను కాంగ్రెస్ ప్రభుత్వం కూడగట్టుకుందని తెలిపారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల పాలు చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం మూసి సుందరీకరణ పేరుతో రూ.లక్ష 80 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి ఇంతవరకు డీపీఆర్ తయారు చేయలేదన్నారు. కాంగ్రెస్‌పై వ్యతిరేకతతోనే హర్యానా రాష్ట్రంలో బీజేపీకి ప్రజలు పట్టం కట్టారన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సహకరించకుండా ముందుకు పోనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జమ్మూ కాశ్మీర్ లో బీజేపీకి గణనీయంగా ఓట్ల శాతం పెరిగిందని పార్టీని కొనియాడారు. ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో బీజేపీకి అధిక ఓట్లు రావడం విశేషమన్నారు. దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటకం పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మోదీ ప్రధాని అయ్యాక ఆలయాల రూపురేఖలు మారుతున్నాయని చెప్పారు. భద్రాచలం, రామప్ప, జోగులాంబ, బల్కంపేట ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. వెయ్యి స్తంభాల మండపంలో పూజా కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. దేశ వ్యాప్తంగా 150 దేవాలయాలకు పూర్వవైభవం తీసుకొస్తున్నాం. ఇప్పుడు యువత కూడా పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నారు. దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణం పెరుగుతోంది. పెద్దలపై గౌరవం, దేశభక్తి, సమాజంపై బాధ్యత పెంచుకోవాలి. మరింత అంకితభావం, చిత్తశుద్ధితో దేశాభివృద్ధికి కృషి చేస్తాం. మోదీ ప్రభుత్వ హయాంలోనే రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో భద్రకాళి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## అమరావతిలో 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్'

### ట్వీట్ చేసిన సిఎం చంద్రబాబు

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

భారత పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన నేపథ్యంలో ఆయన జ్ఞాపకార్థం ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయనతో ఉన్న అనుబంధాన్ని, భారత పారిశ్రామిక రంగానికి ఆయన చేసిన సేవల్ని దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో ఏపీ రాజధాని అమరావతిలో 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' స్థాపించనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ట్వీట్ చేశారు. ఈ హబ్ ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఎకోసిస్టమ్, మెంటర్ స్టార్టప్‌లను ప్రోత్సహిస్తుందని చంద్రబాబు అన్నారు. ఈ హబ్ ఐదు ఇతర జోనల్ కేంద్రాలకు అనుసంధానించబడుతుందని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న రంగాలలో సాంకేతికత, నైపుణ్యాల మెరుగుదలని ఈ హబ్ సులభతరం చేస్తుందని చంద్రబాబు ట్వీట్‌లో పేర్కొన్నారు. 86 ఏళ్ల రతన్ టాటా అక్టోబర్ 9న నగరంలోని బ్రీచ్ క్యాండీ హాస్పిటల్‌లో కన్నుమూశారు. ఈయన మరణాంతరం టాటా ట్రస్టు కొత్త ఛైర్మన్‌గా నోయెల్ టాటాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## సాయిబాబాకు ఘనంగా నివాళి

### గన్‌పార్క్ వద్ద నివాళి అర్పించిన ప్రముఖులు

### అనంతరం గాంధీ ఆస్పత్రికి బాడీ అప్పగింత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద ప్రొఫెసర్ సాయిబాబా పార్థివదేహానికి పలువురు నివాళులర్పించారు. అనంతరం ఇంటికి తరలించగా పలువురు నివాళి అర్పించారు. తదుపరి పార్థివదేహాన్ని గాంధీ ఆస్పత్రికి అప్పగించారు. అంతకుముందు గన్ పార్క్ వద్దసీపీఐ నేత నారాయణతో పాటు పలువురు వామపక్ష నేతలు అంజలి ఘటించారు. సాయిబాబా అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చారు. కామ్రేడ్ సాయిబాబా అమర్‌రహే, లాల్ సలాం, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. గన్‌పార్కు వద్ద 5 నిమిషాల సంతాప సమావేశం ఏర్పాటు చేస్తామని కుటుంబసభ్యులు, అభిమానులు కోరగా.. పోలీసులు నిరాకరించారు. సాయిబాబా పార్థివదేహాన్ని అంబులెన్స్‌లోనే ఉంచి నిర్వహిస్తామని చెప్పినా అనుమతి ఇవ్వలేదు. దీంతో సాయిబాబా అభిమానులు, పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. అనంతం సాయిబాబా భౌతికకాయాన్ని మౌలాలిలోని ఆయన నివాసానికి తరలించారు. పుస్తకాలు కాకుండా సమాజాన్ని చదివేవారు మేధావులని సీపీఐ నేత నారాయణ అన్నారు. సాయిబాబా అలాంటి



వ్యక్తి అని కొనియాడారు. గన్‌పార్కు వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. సాయిబాబాను పదేళ్లు అన్యాయంగా జైల్లో నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. దోషి ఎవరో తేల్చాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తికి లేఖ రాస్తామని నారాయణ చెప్పారు. సాయిబాబా భౌతిక కాయానికి మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కోదండరామ్ నివాళి అర్పించారు. జైలు నుంచి వచ్చిన కొన్నాళ్లకే సాయిబాబా మరణించడం బాధాకరమని హరీశ్‌రావు అన్నారు. సమాజంలో మార్పు, హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. హక్కుల కోసం పోరాడేవారిపై అక్రమ కేసులు పెట్టడం బాధాకరమన్నారు. సాయిబాబాపై కేంద్రం అణచివేత ధోరణితో వ్యవహరించిందని కోదండరామ్ తెలిపారు. ఆయన మృతికి కేంద్రం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ మౌలిక సూత్రాల అమలు కోసం సాయిబాబా పోరాడారని తెలిపారు. ప్రజాస్వామ్యవాదులంతా ఆయన నిర్బంధాన్ని ఖండించారని కోదండరామ్ గుర్తుచేశారు.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



## ప్యాట్ కమ్మిన్స్ తిరిగి వన్డేల్లో రీ ఎంట్రీ

**అక్షిత ప్రతినిధి :**

స్వదేశంలో పాకిస్తాన్‌తో జరగనున్న మూడు వన్డేల సిరీస్‌కు 14 మంది సభ్యులతో కూడిన తమ జట్టును క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. ఈ సిరీస్‌తో కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ తిరిగి వన్డేల్లో రీ ఎంట్రీ ఇచ్చాడు. వన్డే ప్రపంచ కప్ 2023 విజయం తర్వాత కమ్మిన్స్ వన్డేల్లో తొలిసారి ఆడనున్నాడు. పాట్ కమిన్స్‌తో పాటు వెటరన్ ఆల్ రౌండర్ మార్కస్ స్టోయినిస్ కూడా వన్డే జట్టులోకి తిరిగి వచ్చాడు. అయితే ఈ సిరీస్‌కు స్టార్ ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ గాయం కారణంగా దూరమయ్యాడు. మరోవైపు స్టార్ క్రికెటర్లు ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్‌కు ఈ జట్టులో చోటు దక్కలేదు. గత కొంత కాలంగా అవిరామంగా క్రికెట్ ఆడుతున్న వీరిద్దరికి సెలక్టర్లు విశ్రాంతి ఇచ్చారు. యువ ఆటగాళ్లు జాక్ ఫ్రెసర్ ముక్‌గర్క్, కూపర్ కొన్నోలీలు పాక్ సిరీస్‌కు ఎంపికయ్యారు. కాగా ఈ సిరీస్ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 సన్నహాకాల్లో భాగంగా జరగనుంది. నవంబర్ 4న మెల్‌బోర్న్ వేదికగా జరగనున్న తొలి వన్డేతో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఆ తర్వాత రెండో వన్డే నవంబర్ 8న ఆడిలైడ్‌లో రెండో వన్డే, నవంబర్ 10న పెర్త్‌లో ఆఖరి వన్డే జరగనుంది. ఆస్ట్రేలియా జట్టు: పాట్ కమిన్స్ (కెప్టెన్), సీన్ అబాట్, కూపర్ కొన్నోలీ, జేక్ ఫ్రేజర్-మెక్‌గర్క్, ఆరోన్ హార్డీ, జోష్ హేజిల్‌వుడ్, జోష్ ఇంగ్లిస్, మార్నస్ లాబుషేన్, గ్లెన్ మాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, మార్కస్ స్టోయినిష్, జంపా




## భారత్‌కు ఎన్నో అత్యుత్తమ ఆప్షన్లు ఉన్నాయి

### న్యూజిలాండ్ హెడ్‌కోచ్ గ్యారీ స్టెడ్

**అక్షిత ప్రతినిధి :**

టీమిండియా బెంచ్ పటిష్టంగా ఉందని.. .. గాయాల వల్ల భారత జట్టుకు ఎలాంటి ఇబ్బందీ ఉండదని న్యూజిలాండ్ హెడ్‌కోచ్ గ్యారీ స్టెడ్ అన్నాడు. కీలక ఆటగాళ్లు లేకపోయినా ప్రత్యర్థి జట్టుకు గట్టి సవాలు విసరగల సత్తా రోహిత్ సేనకు ఉందని ప్రశంసించాడు. ముఖ్యంగా టెస్టుల్లో భారత్‌కు ఎన్నో అత్యుత్తమ ఆప్షన్లు ఉండటం సానుకూల అంశమని పేర్కొన్నాడు. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2023-25లో భాగంగా టీమిండియా న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌లు ఆడనుంది. ఇరుజట్ల మధ్య అక్టోబరు 16(బుధవారం) నుంచి ఈ సిరీస్ మొదలుకానుంది. ఈ నేపథ్యంలో కివీస్ ప్రధాన కోచ్ గ్యారీ స్టడ్ మీడియాతో ముచ్చటించాడు. ఈ సందర్భంగా.. "గాయాల వల్ల ఆటగాళ్లు దూరమైతే.. మిగతా జట్ల లాగా టీమిండియాకు పెద్దగా ఇబ్బంది ఉండదు. ఒక్క ఆటగాడు దూరమైతే అతడి స్థానంలో అంతే నైపుణ్యం గల మరొక ఆటగాడు వస్తాడు. టీమిండియా తగినన్ని ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా టెస్టు క్రికెట్‌లో నైపుణ్యం, అనుభవం గల ఆటగాళ్లు ఎంతో మంది ఉన్నారు. టీమిండియా బ్రాండ్ క్రికెట్ వల్ల పర్యాటక జట్లకే ఎల్లప్పుడూ ఇబ్బంది. మాకు ఇక్కడ కఠిన సవాలు ఎదురుకాబోతోంది. అయితే, అత్యుత్తమ ఆట తీరుతో దానిని మేము అధిగమిస్తాం. ఉత్తమ తుదిజట్టుతో బరిలోకి దిగి అనుకున్న ఫలితాలు రాబడతాము. వైఫల్యాలు దాటుకుని.. గొప్పగా ముందుకు సాగేందుకు సిద్ధంగా ఉన్నాము" అని గ్యారీ స్టెడ్ పేర్కొన్నాడు. కాగా టీమిండియా ఇటీవల బంగ్లాదేశ్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసి జోరు మీద ఉండగా.. న్యూజిలాండ్ మాత్రం శ్రీలంక చేతిలో 2-0తో వైట్‌వాష్‌కు గురైంది. ఇదిలా ఉంటే.. భారత సీనియర్ పేసర్ మహ్మద్ షమీ ఇంకా అందుబాటులోకి రాలేదు. వన్డే వరల్డ్‌కప్-2023 తర్వాత గాయం కారణంగా జట్టుకు దూరమైన షమీ కివీస్ సిరీస్‌కూ దూరంగానే ఉండనున్నాడు.

## ఈ భారత జట్టు ప్రపంచంలోని ఏ జట్టునైనా ఓడించగలదు

### మాజీ వికెట్ కీపర్-బ్యాటర్ పార్థివ్ పటేల్

**అక్షిత ప్రతినిధి :**

న్యూజిలాండ్‌తో భారత్ మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ముందు రోహిత్ శర్మ నేతృత్వంలోని జట్టు ప్రస్తుతం ప్రపంచంలోని ఏ జట్టునైనా ఓడించగలదని మాజీ వికెట్ కీపర్-బ్యాటర్ పార్థివ్ పటేల్ గట్టిగా నమ్ముతున్నాడు. న్యూజిలాండ్ భారత్‌ను ఓడించిన సమయం నుండి. 2021 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో, 2023లో భారత్ మరో ఫైనల్‌కు చేరుకుంది మరియు ప్రస్తుతం ఈ ఫార్మాట్‌లో అగ్రస్థానంలో ఉంది. బంగ్లాదేశ్‌పై 2-0తో సిరీస్ గెలిచిన తర్వాత వారు కూడా వస్తున్నారు, ముఖ్యంగా వర్షం పడిన కాన్పూర్ టెస్ట్‌లో దూకుడుగా బ్యాటింగ్ చేసి అద్భుతమైన విజయాన్ని నమోదు చేసిన తర్వాత. బంగ్లాదేశ్‌పై పిచ్‌లు ఎలా ఉన్నాయో నాకు కనిపించడం లేదు. ఇది చెన్నై మరియు కాన్పూర్‌లో ఉన్నంత సీమింగ్ కాదు, కానీ ఈ జట్టును చూస్తుంటే, భారతదేశానికి అలాంటి పిచ్‌లు లేదా టర్నర్‌లు కూడా అవసరమని నేను అనుకోను. ఈ సమయంలో ప్రపంచంలోని ఏ జట్టునైనా ఓడించడానికి ఈ భారత జట్టు సరిపోతుంది. సహజంగానే, రోహిత్ శర్మ అతను ఆడుతున్న తీరుతో కొన్ని పరుగులు సాధించాలని వారు కోరుకుంటారు మరియు అక్షర్ పటేల్‌కు అవకాశం లభించవచ్చు. న్యూజిలాండ్‌పై, మీరు సిరీస్ గెలవాలని కోరుకుంటారు మరియు ఏదో ఒక సమయంలో భారత్‌కు సవాలు ఎదురవుతుంది. అయితే న్యూజిలాండ్‌ను ఓడించే సిబ్బంది భారత్‌కు ఉందని నేను భావిస్తున్నాను, 'అని పార్థివ్ %జీఱశీజఱఅవమొఖ%తో అన్నారు. భారతదేశం అక్టోబర్ 16న బెంగళూరులో న్యూజిలాండ్‌తో ప్రారంభ మ్యాచ్‌ను ఆడుతుంది, ఆ తర్వాత పూణే మరియు ముంబైలలో తదుపరి రెండు మ్యాచ్‌లు ఆడుతుంది. 25 టెస్ట్ క్యాప్‌లు సాధించిన పార్థివ్, ఎడమచేతి వాటం స్పిన్ ద్వయం మిచెల్ సాంట్నర్ మరియు అజాజ్ పటేల్‌లకు వ్యతిరేకంగా బ్యాటర్‌లు గతంలో చేసిన పోరాటాల కారణంగా భారత్‌కు ఎదురైన సవాలు గురించి జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని భావించాడు. %ఔజ%ని దృష్టిలో ఉంచుకుని, నేను ఖచ్చితంగా భారత్ 3-0తో గెలవాలని కోరుకుంటున్నాను మరియు అది ఒక సంభావ్య ఫలితం. కానీ భారత్‌కు సవాల్ ఎదురవుతుంది, ఎడమచేతి వాటం స్పిన్నర్లు మిచెల్ సాంట్నర్ మరియు అజాజ్ పటేల్‌లను నిర్వహించడం వారి అతిపెద్ద సవాలు. ఎడమచేతి వాటం స్పిన్నర్లతో భారత్ ఎప్పుడూ పోరాడుతూనే ఉంది, కనుక ఇది వారికి అతిపెద్ద పరీక్ష.ఈ ఏడాది చివర్లో ఆస్ట్రేలియాలో జరిగే అన్ని ముఖ్యమైన ఐదు మ్యాచ్‌ల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సిరీస్ గురించి ఆలోచించే బదులు, భారతదేశం తమ చేతిలో ఉన్న పనిపై దృష్టి పెట్టాలని మాజీ కీపర్ మరియు సెలెక్టర్ సబా కరీమ్ భావిస్తున్నారు. భారతదేశానికి అతిపెద్ద సవాలుగా నేను భావిస్తున్నాను. వర్తమానంపై దృష్టి కేంద్రీకరించండి మరియు ఆస్ట్రేలియన్ పర్యటన గురించి చాలా దూరం ఆలోచించవద్దు. ఉత్తేజకరమైన యువ పేస్ బౌలర్ల ఆవిర్భావం వంటి ఇటీవలి హోమ్ సిరీస్‌లలో మనం చూసిన సానుకూలాంశాలను వారు ఉంటుంది.

# రూపాయి..బెంబేలు

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

### చారిత్రక కనిష్ఠస్థాయికి మారకం విలువ పైసలు పడిసోయి 84.10కి పతనం

**ముంబై,**

దేశీయ కరెన్సీ విలవిలలాడుతున్నది. డాలర్ దెబ్బకు కరెన్సీ చారిత్రక కనిష్ఠ స్థాయికి జారుకున్నది. ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ తొలిసారిగా 84 స్థాయిని అధిగమించింది. శుక్రవారం ఒకేరోజు 12 పైసలు దిగజారి మునుపెన్నడూ లేనివిధంగా 84.10 స్థాయికి జారుకున్నది.దేశీయ ఈక్విటీ మార్కెట్లు బలహీనంగా ఉండటం, డాలర్‌కు డిమాండ్ ఉండటం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా పెట్టుబడులను ఉపసంహరించుకోవడంతో పాటు అంతర్జాతీయంగా ఉద్రిక్తకర పరిస్థితులు నెలకొనడంతో చమురు ధరలు భగ్గుమనే అవకాశం ఉండటంతో కరెన్సీ విలువ బలహీన పడటానికి ప్రధాన కారణాలని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు.

### ప్రారంభంలో లాభాలు..

ఫారెక్స్ మార్కెట్ ప్రారంభంలో లాభపడిన రూపాయి విలువ సమయం గడుస్తున్న కొద్ది నష్టాల్లోకి జారుకున్నది. 83.97 వద్ద ప్రారంభమైన డాలర్-రుపీ ఎక్స్ఛేంజ్ రేటు 83.96 స్థాయి నుంచి 84.10 స్థాయిలో కదలాడింది. చివరకు 12 పైసలు నష్టపోయి 84.10 వద్ద ముగిసింది. ఆగస్టు 8 తర్వాత కరెన్సీకి ఇదే కనిష్ఠ స్థాయి ముగింపు. రూపాయి పతనాన్ని అడ్డుకట్ట వేయడానికి రిజర్వు బ్యాంక్ అన్ని విధాలుగా ప్రయత్నించినప్పటికీ విఫలమైంది.వీటికి తోడు ఎఫ్ఐఐలు భారీగా పెట్టుబడులను ఉపసంహరించుకోవడం పతనానికి ఆజ్యంపోసిందని ఫిన్‌రెక్స్ ట్రెజరీ హెడ్ అనిల్ కుమార్ తెలిపారు. రూపాయి విలువ ఇలాగే పడిపోతే దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపనున్నదన్నారు. విదేశాల నుంచి దిగుమతయ్యే వస్తువుల కోసం అధికంగా చెల్లింపులు జరుపాల్సి ఉంటుందని చెప్పారు. స్వల్పకాలంలో రూపాయి 84.25 స్థాయికి పతనం కావచ్చునని ఆయన అంచనావేస్తున్నారు. రూపాయి పతనంతో దిగుమతిదారులు తమ కొనుగోళ్లను నిలిపివేయనున్నారు.

### విదేశీ మారకం నిల్వలు డౌన్

రికార్డు స్థాయిలో దూసుకుపోయిన విదేశీ మారకం నిల్వలు కరిగిపోయాయి. ఈ నెల 4తో ముగిసిన వారాంతానికిగాను ఫారెక్స్ రిజర్వులు 3.709 బిలియన్ డాలర్లు తరిగిపోయి 701.176 బిలియన్ డాలర్లకు పడిపోయినట్లు రిజర్వుబ్యాంక్ తన వారాంతపు సమీక్షలో వెల్లడించింది. గతవారంలో విదేశీ కరెన్సీ రూపంలోవున్న ఆస్తుల విలువ తరిగిపోవడం ఇందుకు కారణమని తెలిపింది. గతవారంలో 3.511 బిలియన్ డాలర్లు తగ్గి 612.643 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. అలాగే గోల్డ్ రిజర్వులు 40 మిలియన్ డాలర్లు తగ్గి 65.756 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.




## గోల్డ్ హైజంప్.. ఒకేరోజు రూ.1,150 పెరిగిన తులం ధర

**న్యూఢిల్లీ,**

బంగారం ధరలు మళ్లీ భగ్గుమంటున్నాయి. ప్రస్తుత పండుగ సీజన్‌కు తోడు అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాల ధరలు భారీగా పుంజుకోవడంతో దేశీయంగా ధరలు రికార్డు స్థాయిలో దూసుకుపోతున్నాయి. ఇదే క్రమంలో శుక్రవారం తులం బంగారం ధర రూ.1,150 ఎగబాకి రూ.78,500 పలికింది.ఆభరణాల కొనుగోళ్లు పుంజుకోవడం, గ్లోబల్ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలతో ధరలు పెరిగాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. బంగారంతోపాటు వెండి కూడా పెరిగింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ అధికంగా ఉండటంతో కిలో వెండి రూ.1,500 అధికమై రూ.93 వేలు పలికింది. వరుసగా రెండోరోజు కూడా ధరలు పెరగడం విశేషం. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 30 డాలర్లు పెరిగి 2,670 డాలర్లకు చేరుకున్నది.



# ప్రభుత్వ ఇంటి స్థలాలను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



దుబ్బాక గ్రామంలో గతంలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు అన్యాక్రాంతం కాకుండా ఆపి అక్రమ కట్టడాలను నిరోధించాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు మేడి గణేష్, శాఖ కార్యదర్శి గుండాల ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీఓ కు వినతిపత్రం ఇచ్చి మాట్లాడుతూ సుందరయ్య కాలనీలో పేదలకు పంచగా మిగిలిన ప్రభుత్వ స్థలాల్లో కొంతమంది అక్రమంగా ఇంటి నిర్మాణాలు చేపడుతున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని, ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వారిపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ నాయకులు గుండాల సుందర్, గుండాల నరేష్,నరేష్, మత్స్యగిరి పాల్గొన్నారు.

# తమ్మడపల్లిలో దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారభం...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



రైతులు పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకో వాలని, జిల్లా సహకార సంఘం అధికారి రాజేందర్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్టర్ వేణుగోపాల్, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ అన్నారు. సోమవారం బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పిఎసిఎస్ ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యం రూ. 2320, బీ గ్రేడ్ ధాన్యం రూ. 2300, సన్న ధాన్యముకు 2800 రేటును నిర్ణయించిందన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యతగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా సీఈవో బాలస్వామి,మాజీ సర్పంచ్ మేకల కవిత రాజు, డైరెక్టర్లు బేజాడి సిద్దులు, ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసారం శ్రీనివాస్ రెడ్డి, బైరగోని దామోదర్, స్థానిక రాజయ్య, బెజాడి నాగరాజు, ఉపేందర్ రెడ్డి , సిద్ధారెడ్డి, శ్రీను , రాజయ్య పాల్గొన్నారు.

# అమ్మ నాన్న అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకిషన్ జన్మదిన సందర్భంగా యువజన నాయకుడు కేశ కిరణ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ లోని అమ్మానాన్న అనాధ ఆశ్రమంలో 600మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గంగుల రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, గుత్తా నర్సిరెడ్డి, నంద్యాల బిక్షం రెడ్డి, గంగుల కృష్ణారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, పెద్దగోని వెంకటేశ్, బిక్షపతి, కేస సాయి, కేస సందీప్, గర్దాస్ వేణు, పబ్బు మచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈతకు వెళ్లి... కాల్వలో గల్లంతై

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



నాగార్జునసాగర్ ఎడమ కాల్వలో ఈతకు వెళ్లి మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన పి.వెంకటాచారి (37) గల్లంతయ్యారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు మిర్యాలగూడ మండలం దొండవారిగూడెం గ్రామానికి బంధువుల ఇంటికి వెళ్ళిన పి.వెంకటాచారి ఈత కొట్టేందుకు గ్రామ శివారులోని సాగర్ కాల్వకు వెళ్లాడు. ఒకసారి ఈత కొట్టి ఒడ్డుకు చేరాడు. రెండోసారి 5:30 గంటలకు ఈత కొడ్తూ నీటి ప్రవాహ వేగం తట్టుకోలేక పోవడంతో భార్య సుష్మ చున్ని అందించిన ఫలితం దక్కలేదు. ప్రవాహంలో కొట్టుకుపోవడంతో మిర్యాలగూడ రూరల్ పోలీసులకు ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాత్రి దరఖాస్తుపై మిస్సింగ్ కేసు నమోదు చేసి గాలింపు చేపట్టగా గల్లంతయిన వ్యక్తి శవం గడ్డిపల్లి గ్రామ సమీపంలోని సాగర్ కాల్వలో లభ్యం కాగా మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించామని రూరల్ ఎస్ఐ లోకేష్ కుమార్ తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

# మేడిపల్లి రాణి కి మాల కమిటీ సభ్యుల సన్మానం

చేర్యాల అక్టోబర్ 14 అక్షిత ప్రతినిధి: చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన మేడిపల్లి రాణి భర్త అనిల్,(ఎర్ర రాణి) తన జన్మస్థలం నల్గొండ జిల్లా, డీఎస్సీ ఫలితాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ లో ఎస్సీ మహిళా కోటాలో మొదటి స్థానంలో ఉద్యోగం రావడం జరిగింది. ఈ సందర్భంగా ముస్త్యాల గ్రామానికి చెందిన మాల సంఘ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద రాణి కి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.



అనంతరం రాణి దంపతులు మాట్లాడుతూ..ఈ రోజు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వల్లనే నాకు ఉద్యోగం వచ్చిందని, ఈ సందర్భంగా అంబేద్కర్ పేరు మీద బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి తమ వంతుగా కొంత డబ్బును జమ చేస్తామని,ఈ డబ్బులతో ఎవరికైనా పై చదువుల కోసం మా వంతు సహాయంగా అందించేందుకు ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్త్యాల గ్రామ మాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల హేతుబద్ధికరణపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం

## జిల్లాలో 4 నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు

## జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత

**సూర్యాపేట అక్షిత బ్యూరో**



పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ మార్పులు చేర్పలపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరి రివిజన్ 2025 లో భాగంగా జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గం లో 01 పోలింగ్ కేంద్రం హుజూర్ నగర్ నియోజకవర్గం లో 3 నూతన పోలింగ్ కేంద్రాలు మొత్తం 4 నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనలమెరకు ప్రతిపాదనలు పంపుతున్నామని తెలిపారు. 89-హుజూర్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం లో గతంలో 308 పోలింగ్ కేంద్రాలు ఉండగా నూతనంగా మేళ్లచెర్వు మండలం దుబ్బాతండా లో ఒక నూతన పోలింగ్ కేంద్రం కోరకు చింతలపాలెం మండలం వజీనేపల్లి లో ఒక నూతన పోలింగ్ కేంద్రం కోరకు గరిడేపల్లి మండలం లో చిన్న గారకుంట తండా లో ఒక నూతన పోలింగ్ కేంద్రం కొరకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని అలాగే రెండు పోలింగ్ కేంద్రాల లొకేషన్స్ మార్పులు చేయటం కోరకు ప్రతిపాదనలు పంపడం జరుగుతూాందనిద తెలిపారు. 90-కోదాడ అసెంబ్లీ నియోజకవర్గం లో గతం లో ఉన్న 296 పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి నూతన, మార్పులు చేర్పులు జరగలేదని అన్నారు. 91- సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం లో గతంలో ఉన్న 271 పోలింగ్ కేంద్రాలలో నాలుగు పోలింగ్ కేంద్రాల లొకేషన్స్ మార్పులు కోరకు అలాగే 2 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పులు కొరకు ప్రపోజల్ పంపడంజరిందన్నారు. 96-తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం లో గతంలో 326 పోలింగ్ కేంద్రాలు ఉండగా మద్దిరాల మండలం గుట్టకాని తండా లో నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటు కొరకు, ఒక పోలింగ్ కేంద్రం లొకేషన్ మార్పు చేయటం కొరకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. 1 జనవరి 2025 నాటికీ 18 ఏండ్లు వయస్సు నిండే వారు నూతన ఓటు కి దరఖాస్తు చేసుకునేవిధంగా అవగాహన కల్పించాలని అధికారులకు, రాజకీయ పార్టీ ప్రతినిధులకి అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ లు శ్రీనివాస్ లు,వేణు మాధవ్,ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాస రాజు,సూర్యాపేట తహసీల్దార్ శ్యామ్ ప్రసాద్ రెడ్డి,కోదాడ తహసీల్దార్ వాజీద్ హుజూర్ నగర్ తహసీల్దార్ నాగేందర్ తుంగతుర్తి తహసీల్దార్ దయానందంకాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, బి ఆర్ ఎస్ ప్రతినిధి సత్యనారాయణ, బి జే పి నుండి హబీద్, బి ఎస్ పి నుండి స్టాలిన్, వై ఎస్ ఆర్ సి పి నుండి రమేష్, ఎలక్షన్ డి టి వేణు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

## -రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

## -పెండింగ్ అంగన్వాడీ భవనాలను పూర్తి చేయాలి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

గ్రామాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు రఘునాథపాలెం మండలంలో పలు గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రఘునాథపాలెం మండలంలో మంత్రి పర్యటించి ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులు అంచనా విలువ రూ. 17.50 లక్షలతో రజబ్ అలీ నగర్ లో చేపట్టిన అంతర్గత (6) సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు రూ. 30 లక్షలతో ఎన్.వి బంజరలో చేపట్టిన (7) సిసి రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 87 లక్షలతో పంగిడిలో చేపట్టిన (22) సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ డ్రైన్ రోడ్డు నిర్మాణ సమయంలో లెవల్స్ సరిగ్గా మెయింటైన్ చేయాలని లేని పక్షంలో మరిన్ని ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంటుందని మంత్రి అధికారులకు సూచించారు. గుడిసెలు రేకుల షెడ్ల లలో ఉంటున్న వారి వివరాలు అందజేస్తే వారికి అర్హత మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. రఘునాథ పాలెం మండలంలో పోడు పట్టాలు జారీ చేసిన గిరిజన రైతులు వారి పొలాల్లో వేసుకున్న బోర్లకు విద్యుత్తు కనెక్షన్ అందజేసేందుకు అవసరమైన అనుమతులు వెంటనే జారీ చేయాలని మంత్రి గిరిజన శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. సర్వే జరిగి



మిగిలి ఉన్న పోడు భూముల పంపిణీకి చర్యలు తీసుకోవాలని మంత్రి గిరిజన అభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో చరవాణిలో ఆదేశించారు. రఘునాథపాలెం మండలంలో పెండింగ్ లో ఉన్న అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని అవసరమైన నిధులను ప్రత్యేకంగా అందజేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. 2 లక్షలకు పైగా ఉన్న రుణాలకు ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటిస్తుందని దాని ప్రకారం లబ్ధిదారులు 2 లక్షల పైన ఉన్న రుణాలు చెల్లిస్తే ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ సొమ్ము విడుదల చేస్తుందని అన్నారు. ఎన్ వి బంజార గ్రామంలో ఆర్ఓఎఫ్ ఆర్ పట్టాలు ఉన్న పొలాల్లో వేసిన బోర్లకు విద్యుత్ కనెక్షన్లు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామంలో అవసరమైన అదనపు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని మంత్రి విద్యుత్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పంచాయతీ రాజ్ డిఈ యు మహేష్ బాబు ఏఈ జే చిరంజీవి ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ అమ్మకాలపై కొరడా

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**





మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో ప్లాస్టిక్ కవర్ల అమ్మకంపై నిషేధం అమలు చేస్తూ జరిమానాలు విధిస్తున్న మున్సిపల్ అధికారులు. సోమవారం పట్టణంలోని వివిధ దుకాణాలను తనిఖీ చేశారు. ఆర్.సత్యనారాయణ అనే వ్యాపారి నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగించడంతో జరిమానా విధించామని కమిషనర్ ఎండీ.యూసుఫ్ తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా 120 మైక్రోన్ లోపు ప్లాస్టిక్ వినియోగించాలని, మట్టిలో కలిసే ప్లాస్టిక్ వినియోగించాలని కోరామని అయిన పాటించని వారిపై ప్రతి రోజు తనిఖీ చేసి జరిమానా విధిస్తామని ఆయన తెలిపారు. తనిఖీల్లో శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ జాఫర్, జవాన్లు సాదిక్, నాగరాజు పాల్గొన్నారు.

# శ్రీ మాతాజీ నిర్మలాదేవి జన్మ శతాబ్దికి స్మారక నాణెం విడుదల

**న్యూ ఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ నేషనల్ మ్యూజియంలో, ప్రపంచానికి ఆత్మ సాక్షాత్కారం అనుభవం ఇచ్చిన పరమ పూజ్య శ్రీ మాతాజీ నిర్మలా దేవి జన్మ శతాబ్దికి స్మారక నాణెం విడుదల చేయబడింది. ఈ సందర్భంలో నితిన్ గడ్కరీ సభను ఉద్దేశిస్తూ, శ్రీ మాతాజీ యొక్క ఆధ్యాత్మిక రంగంలో చేసిన సేవలు అపూర్వమైనవని మరియు సహజయోగం ద్వారా ప్రపంచానికి భారతదేశానికి ఇచ్చిన గుర్తింపు అనతికాలంలో మరువబడదని చెప్పారు. అనిల్ శాస్త్రి చెప్పారు. శ్రీ మాతాజీ ఆధ్యాత్మికత మాత్రమే కాకుండా సంపూర్ణ భారతీయ సాంస్కృతికాన్నీ ప్రపంచానికి ప్రత్యేకంగా పరిచయం చేశారు. వారి కుటుంబమంతా స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వామ్యంగా ఉన్నారు. ఆమె ఆధ్యాత్మిక ప్రయత్నం ద్వారా మానవత్వం పూర్తిస్వేచ్ఛ వైపు పురోగమించింది. ఇది అద్భుతం, నేడు ప్రపంచం మొత్తం సహజ మార్గంలో ముందుకు వెళుతోంది. సహజయోగం మాజీ వైస్ చైర్మన్ మరియు భారత ప్రభుత్వంలో వివిధ పదవుల్లో పనిచేసిన మాజీ సీనియర్ అధికారి శ్రీ దినేష్ రాయ్, నాణెం గురించి మాట్లాడుతూ, శ్రీ మాతాజీ నిర్మలా దేవి జన్మ శతాబ్ది స్మారక నాణెం చట్టపరమైనదని కానీ చలామణిలో లేని నాణెం అని వివరించారు. నాణెం ముందువైపు భారతదేశ జాతీయ చిహ్నం మరియు దేవనాగరి లిపిలో "సత్యమేవ జయతే" మరియు "భారత్" అని ఉంటాయి, వెనుకవైపు పరమ పూజ్య శ్రీ మాతాజీ చిత్రంతో 1923 మరియు 2023 సంవత్సరాలు ముద్రించబడ్డాయి. భారత ప్రభుత్వం ఈ పుణ్యకార్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు మరియు మానవతకు చేసిన ఆమె అప్రతిహత మరియు నిస్వార్థ సేవలకు ఆమెను జాతీయ ప్రాధాన్యత కలిగిన వ్యక్తిగా గుర్తించడం అత్యంత ప్రాముఖ్యంగా ఉందని తెలిపారు. గమనించదగ్గ విషయం ఏమంటే, 1923 మార్చి 21న మధ్యప్రదేశ్‌లోని చింద్వారా ప్రాంతంలో జన్మించిన పరమ పూజ్య శ్రీ మాతాజీ నిర్మలాదేవి, కుండలిని జాగృతం చేసి సహజయోగం అనే ఒక కొత్త ధ్యాన పద్ధతిని ఆవిష్కరించారు. ఆమె 120 దేశాలకుపైగా




పర్యటించి మానవజాతికి ఉచితంగా ఆత్మ సాక్షాత్కారం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్రీయ మంత్రి నితిన్ గడ్కరీ (రోడ్డు రవాణా మరియు హైవేస్), ప్రత్యేక అతిథిగా శ్రీ అనిల్ శాస్త్రి (మాజీ కేంద్రీయ మంత్రి) పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com





# జనవరిలో సెట్స్‌పైకి మహేశ్‌బాబు సినిమా

మహేశ్‌బాబు కథానాయకుడిగా ప్రముఖ దర్శకుడు రాజమౌళి ఓ భారీ ప్రాజెక్ట్ తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ఎంబి29 ఇది ప్రచారంలో ఉంది. భారీ బడ్జెట్‌తో ప్రతిష్ఠాత్మక స్థాయిలో తెరకెక్కనున్న ఈ సినిమా గురించే సినీ ప్రియులందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే చిత్ర రచయిత విజయేంద్ర ప్రసాద్ తాజాగా ఎస్ఎస్ఎంబి29 షూటింగ్ గురించి మాట్లాడారు. 'మాస్టర్ క్లాస్ బై మిస్టర్ విజయేంద్ర ప్రసాద్' అనే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. జనవరి నుంచి మహేశ్ - రాజమౌళి మూవీ షూట్ ప్రారంభం కానుందని చెప్పారు. ఈ కథ రాయడానికి దాదాపు రెండేళ్లు టైమ్ పట్టిందన్నారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై సినీ ప్రియులు, ముఖ్యంగా మహేశ్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు.



# రజనీ వేట్టయాన్ మూవీ

## సాదాసీదా కథతో పట్టు తప్పిన కథనం

గత సంవత్సరం జైలర్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రం తర్వాత సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తోన్న కొత్త చిత్రం 'వే÷-టయాన్' దర్శకుడు జై భీమ్ వంటి కల్ట్ చిత్రాన్ని అందించిన టీ.జె.జ్ఞానవేల్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా భారీ బడ్జెట్ చిత్రాల నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ పాన్ ఇండియా మూవీగా నిర్మించింది. బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ మంజు వారియర్, ఫహాద్ ఫాజిల్ రానా దగ్గుబాటి, రితికా సింగ్, దుషరా విజయన్, రోహిణి, అభిరామి ఇతర కీలక పాత్రల్లో నటించడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. గురువారం ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా రజనీకాంత్ ఇంట్రో బాగా కుదిరిందని కానీ ఫస్టాఫ్ చాలా స్లోగా నడిపించారని ఇంటర్వెల్ బ్యాంగ్ అదిరిపోయిందని చాలామంది పోస్టులు పెట్టాడుతున్నారు. సినిమాకు అనిరుధ్ సంగీతం వెన్నెముక అని మరోసారి తనేంటో రుజువు చేసుకున్నాడని,సెకండాఫ్ సినిమాకు బలమని అంటున్నారు. ముఖ్యంగా నేటి టెక్నాలజీని ఉపయోగించు కుని హత్యలు చేస్తున్న ఓ సీరియల్ కిల్లర్‌ను పట్టుకునే నేపథ్యంలో సాగే కథతో రజనీకాంత్‌తో జ్ఞాన్‌వే ల్ రాజా మంచి ప్రయోగం చేశాడని పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. అమితాబ్ బచ్చన్ పాత్ర నిడివి తక్కువే అయినప్పటికీ మెప్పిస్తారని పోస్టులు పెడతున్నారు. సినిమా థ్రిల్లర్‌గా నడిచినా భావోద్వేగాలు కూడా ఆకట్టుకుంటాయంటున్నారు. అథియన్ ఓ ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్. నిజాయతీతో పాటు ధైర్యం ఎక్కువ. న్యాయం కోసం చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకోవడానికి ఏమాత్రం వెనకాడడు. అలాంటి అధికారిని శరణ్య (దుశారా విజయన్) అనే ఓ స్కూల్ టీచర్ హత్య కలచి వేస్తుంది. ఆ హత్యకి పాల్పడిన నిందితుడు తప్పించుకోవడంతో ప్రభుత్వంపైనా, పోలీసు అధికారులపైనా ఒత్తిడి పెరుగుతుంది. దాంతో అథియాన్ రంగంలోకి దిగాల్సి వస్తుంది. ఆయన కేసు బాధ్యతల్ని తీసుకున్న తర్వాత కొన్ని గంటల్లోనే హంతకుడిని మట్టు బెడతాడు. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాలేమిటి?మానవ హక్కుల కోసం పోరాటం చేస్తున్న న్యాయమూర్తి సత్యదేవ్ (అమితాబ్ బచ్చన్) ఈ ఎన్‌కౌంటర్‌ని ఎందుకు తప్పు పట్టాడు. ఆ కేసుని మళ్లీ పరిశోధించాల్సిన అవసరం అథియాన్‌కి ఎందుకొచ్చింది? విజయవంతమైన తన 'జై భీమ్' తరహాలోనే మరోసారి దర్శకుడు న్యాయం, విద్య సమానంగా అందాలనే ఓ బలమైన అంశాల్ని ఎంచుకుని ఈ చిత్రాన్ని మలిచారు. కథ చెప్పిన ఉద్దేశం, దాన్ని ఓ క్రైమ్ థ్రిల్లర్‌గా ఎన్‌కౌంటర్స్‌తో ముడిపెట్టి చెప్పిన విధానం మెచ్చుకోదగ్గదే. అయితే రజనీకాంత్ ఇమేజ్‌కి తగ్గ వాణిజ్యాంశాలు కానీ, కథనం పరంగా సగటు ప్రేక్షకుడిలో ఆసక్తిని రేకెత్తించే మలుపులు కానీ లేకపోవడంతో సినిమా ఒక దశ దాటిన తర్వాత సామాజిక వ్యాఖ్యానంతో కూడిన ఓ డాక్యుమెంటరీలా అనిపిస్తుంది. సినిమా అంతా కేవలం ఓ హత్య కేసు చుట్టూనే సాగడం కూడా పెద్దగా మెప్పించదు. రజనీకాంత్‌ని ఆయన మార్క్ సన్నివేశాలతోనే పరిచయం చేసిన దర్శకుడు ఆ తర్వాత మెల్లగా కథలోకి వెళ్లారు. మానవ హక్కుల కోసం పోరాటం చేసే న్యాయమూర్తి సత్యదేవ్‌కీ, ఎన్‌కౌంటర్ చేసిన అథియన్‌కీ మధ్య సంఘర్షణ ద్వితీయార్ధానికి కీలకంగా ఉండొచ్చనే అభిప్రాయం కలిగినా, దర్శకుడు ఆ దిశగా దృష్టి పెట్టలేదు. దాంతో ఆ రెండు పాత్రల మధ్య సన్నివేశాలు సాదాసీదాగా సాగిపోతుంటాయి. ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో సాగిన డ్రామా కాస్త, ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ మాఫియా వైపు మళ్లడం, ఆ తర్వాత సన్నివేశాలన్నీ ప్రేక్షకుడి ఊహకు అందేలా సాగడంతోనే సినిమా పట్టు తప్పింది. రానా దగ్గుబాటి కార్పొరేట్ శక్తిగా కనిపిస్తాడు. ఆయన ఆ పాత్రలో కనిపించిన విధానం ఆకట్టుకుంటుంది. రితికా సింగ్, దుషారా విజయన్, మంజు వారియర్ పాత్రలు కథలో కీలకం. సాంకేతికంగా సంగీతం, కెమెరా విభాగాలు మంచి పనితీరుని కనబరిచాయి. దర్శకుడి కథాలోచన బాగుంది. మాటల్లో బలం ఉంది. కానీ కథని నడిపించిన విధానమే అంతగా మెప్పించదు. కథనం పరంగా మరిన్ని కసరత్తులు జరగాల్సింది. నిర్మాణం ఉన్నతంగా ఉంది.





# 'ఓం శాంతి ఓం' విడుదలైనప్పుడు నెగిటివ్ రివ్యూలు

బాలీవుడ్‌లో నా తొలి చిత్రం 'ఓం శాంతి ఓం' విడుదలైనప్పుడు, కొన్ని నెగిటివ్ రివ్యూలు వచ్చాయి. అందులో ఒక రివ్యూ నన్నెంతో బాధించింది. నా పని నేను పూర్తిస్థాయిలో చేసేలా చేసింది. నా యాస, మాట తీరు, ప్రతిభ, సామర్థ్యాల గురించి అందులో చర్చించారు. ఆవిధంగా నన్ను నేను మార్చుకున్నానని బాలీవుడ్ నటి దీపికా పదుకొణె తాజాగా ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఇందులో తన కెరీర్ గురించి మాట్లాడారు. కెరీర్ ఆరంభంలోనే తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నానని చెప్పారు. ముఖ్యంగా తన తొలి సినిమా 'ఓం శాంతి ఓం' రిలీజ్ అయ్యాక.. అందులో తన మాట తీరు చూసి చాలామంది తీవ్ర విమర్శలు చేశారని చెప్పారు. ఆ సినిమాకు వచ్చిన రివ్యూలు చదివి.. తనని తాను ఎంతో మార్చుకున్నానని తెలిపారు.' నెగిటివ్ రివ్యూలు కూడా ఒక్కోసారి మనకు మంచే చేస్తాయి. దానిని మనం తీసుకునే విధానంలో ఉంటుంది' అని ఆమె చెప్పారు. షారుక్ ఖాన్ కథానాయకుడిగా నటించిన 'ఓం శాంతి ఓం'లో దీపిక పాత్రకు వేరే నటి డబ్బింగ్ చెప్పింది. దీపిక లుక్స్‌తో ఆ వాయిస్‌కు ఏమాత్రం పొంతన కుదరలేదని అప్పట్లో పలువురు విశ్లేషకులు పేర్కొన్నారు. 'ఐశ్వర్య' అనే కన్నడ చిత్రంతో నటిగా తెరంగేట్రం చేసిన దీపికా పదుకొణె.. 'ఓం శాంతి ఓం'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. అనంతరం ఆమె బాలీవుడ్‌లోనే సెటిల్ అయ్యారు. అగ్ర, యువ హీరోల చిత్రాల్లో యాక్ట్ చేసి స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్నారు. బాలీవుడ్ నటుడు రణ్‌వీర్‌సింగ్‌ను వివాహం చేసుకున్న ఆమె.. ఇటీవల పాపకు జన్మనిచ్చారు. ఆమె నటించిన 'సింగమ్ అగైన్' విడుదలకు సిద్ధంగా ఉంది. రోహిత్ శెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో దీపిక పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. నవంబర్ 1న ఇది విడుదల కానుంది.

# పారితోషికం తగ్గించిన మంగళూరు భామ..

మంగళూరు భామ పూజా హెగ్డే ఇటీవలకాలంలో రేసులో కాస్త వెనకబడింది. వరుస ఫ్లాపులు ఆమెను నిరుత్సాహానికి గురిచేశాయి. అయినా ఏమాత్రం అధైర్యపడకుండా కెరీర్‌లో భారీ విజయం కోసం ప్రయత్నాలు చేస్తున్నది. తమిళ అగ్ర హీరో దళపతి విజయ్ చిత్రంలో ఈ భామ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే.. ఈ సినిమా తన కెరీర్‌ను మలుపుతిప్పుతుందనే ఆశాభావంతో ఉంది పూజాహెగ్డే.గతంలో భారీ పారితోషికాన్ని డిమాండ్ చేసే ఆమె ప్రస్తుతం పట్టువిడుపులు ప్రదర్శిస్తున్నదట. దళపతి విజయ్ సినిమాకు తక్కువ పారితోషికం తీసుకుందని తెలిపింది.



## ఆపదలో ఆపన్న హస్తం





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మిర్యాలగూడ మండలం, దామరచర్ల,ఆడవిదేవులపల్లి, వేములపల్లి, మాడుగులపల్లి మండలాలకు చెందిన 130 మంది లబ్ధిదారులకు 38 లక్షల 60వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పొదిల శ్రీనివాస్, టీ.అర్జున్, తలకొప్పుల సైదులు, మాలి కాంతరెడ్డి, ఎల్లారెడ్డి, ఎస్కే జిందా, ముఫ్తీ ఉమర్, నరేందర్,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# హైడ్రా ఆగితే..హైదరాబాద్ మరో వయనాడ్

### కాంగ్రెస్ ప్రభుత్వం మీద బిజెపి, బిఆర్ఎస్ దుష్ప్రచారం

### సాధ్యమైనంత తొందరగా లోకల్ బాడి ఎన్నికల నిర్వహణ

### టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

**నిజామాబాద్, అక్షిత బ్యూరో :**

:ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా ఆగిపోతే.. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మరో వయనాడ్ అవుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా అంశంలో వెనక్కి తగ్గేది లేదని.. హైడ్రా, మూసీ ప్రక్షాళన నిరంతరంగా కొనసాగుతోందని తేల్చి చెప్పారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన మీద కేటీఆర్, హరీష్ రావు, కిషన్ రెడ్డిలవి చిల్లర మాటలని ఫైర్ అయ్యారు. నిజామాద్ జిల్లాలో పర్యటించిన మహేష్ కుమార్ గౌడ్.. ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ కార్యకర్తలతో చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. గత పదేళ్ళలో యువతకు ఉద్యోగాలు ఇవ్వని బీఆరెస్‌కు గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేసే అర్హత లేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పెద్ద ఎత్తున ఉద్యోగలిచ్చామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద దుష్ప్రచారం చేయటానికి బీఆర్ఎస్, బీజేపీ ఒకటయ్యాయని.. సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కాళేశ్వరం సహా బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిపై ఉక్కుపాదం మోపతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనను వివరిస్తూనే స్థానిక సంస్థలు ఎన్నికలకు వెళతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి బీఆర్ఎస్, బీజేపీ నేతలకు లేదని అన్నారు. నిలిచిపోయిన ఎల్ఆర్ఎస్, మాస్టర్ ప్లాన్ అంశాలపై అందరితో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. లోకల్ బాడి ఎన్నికలను సాధ్యమైనంత తొందరగా నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో కుల గణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. రుణమాఫీ, రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చాం, స్థానిక సంస్థల్లో మెజార్టీ సీట్లు తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 50 వేల వరకు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 10 ఏళ్లలో 30 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. రుణమాఫీ విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ ప్రజలను అయోమయానికి గురిచేస్తు న్నాయన్నారు. పదేళ్లలో బీర్ఎస్ ఇచ్చిన రుణమాఫీ ఎంత, కాంగ్రెస్ 9 నెలల్లో ఇచ్చిన రుణ మాఫీ ఎంతో రైతులు గుర్తించాలని సూచించారు. సోషల్ మీడియాని సోషల్ సెన్స్ లేకుండా వాడుతున్నారని పీసీసీ చీఫ్ మండిపడ్డారు. పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఇది తాత్కాలిక ఆనందం ఇచ్చినా దీర్ఘకాలికంగా బి అర్ ఎస్ కు నష్టం చేకూరుస్తుందని హెచ్చరించారు. బీజేపీ, బీఆర్ఎస్ లు ప్రజలను మభ్యపెడుతున్నా యన్నారు. వీలైనంత త్వరలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని తెలిపారు. మంత్రి కొండా సురేఖ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వివాదంపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. పరకాలలో కార్యకర్తల అత్యుత్సాహం వల్లే ఇద్దరి మధ్య వివాదం చెలరేగిందన్నారు. మంత్రి , ఎమ్మెల్యే ఇరువురి తో మాట్లాడినట్లు తెలిపారు.ఈ అంశంపై మాట్లాడాలని ఇన్‌ఛార్జి మంత్రికి చెప్పామన్నారు. మంత్రి సురేఖ, ఎమ్మెల్యే రేవూరి వివాదం పార్టీ అంతర్గత సమస్య త్వరలో సమసిపోతుందని స్పష్టం చేశారు. మరోవైపు ఎమ్మెల్యే పోచారం, మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి పై మధ్య సయోధ్య కుదిర్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. డీసీసీ అధ్యక్షునికి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలకు నష్టం జరగకుండా సామరస్యంగా సమస్య పరిష్కరిస్తామన్నారు. ఆదివారం కొండా వర్గం రేవూరి వర్గం మధ్య ఫ్లెక్సీల వివాదం చెలరేగింది. దసరా బతుకమ్మ వేడుకల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎమ్మెల్యే రేవూరి పేరు లేకపోవడంతో వివాదం మొదలైంది. ఎమ్మెల్యే పేరు పెట్టాలంటూ కొండ వర్గానికి రేవూరి అనుచరులు సూచించారు. రేవూరి ఫోటో లేకుండా ఫ్లెక్సీలు పెట్టడంతో ఫ్లెక్సీలను చించేశారు. ఫ్లెక్సీలు చించి వేసారంటూ రేవూరి అనుచరులపై కొండ వర్గం దాడికి పాల్పడ్డారు. దీంతో గాయాల పాలైన రేవూరి అనుచరులు కొండ వర్గంపై ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని కొండ అనుచరులను అరెస్ట్ చేశారు. ఆధారాలు లేకుండానే తమ కార్యకర్తలను అరెస్ట్ చేశారంటూ కొండ అనుచరులు పేర్కొన్నారు.. గీసుకొండా పోలీస్ స్టేషన్ పరిధిలో 16వ డివిజన్ నర్సంపేట రహదారిపై కొండా వర్గం ధర్నాకు దిగింది. పోలీసులు అదుపులోకి తీసుకున్న తమ వర్గానికి చెందిన కార్యకర్తలను విడుదల చేయాలంటూ ఆందోళన చేపట్టారు. ధర్నా చేస్తున్న కార్యకర్తలపై ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు. సమస్య వివాదాస్పదం కాకుండా రంగంలోకి దిగిన పోలీసులు ఇరు వర్గాలకు నచ్చచెప్పి ట్రాఫిక్ ని క్లియర్ చేశారు. ఈ ధర్నాతో మరోసారి కొండ, రేవూరి ఆధిపత్య పోరు మరోసారి బట్టబయలైంది.




# తెలంగాణకు ప్రతిరూపం గద్దర్

### సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదగాలి

### గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ సినీ పరిశ్రమను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున గౌరవిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ సినీ అవార్డుల కమిటీ మొదటి సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సినీ పరిశ్రమ దేశంలోనే కాదు ప్రపంచములోనే శాసించే స్థాయికి ఎదగాలని అన్నారు. సినీ పరిశ్రమకు ఏ సమస్యలు ఉన్నా వినడానికి, పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి మీ అందరితో చెప్పాలని కోరినట్టు వివరించారు. సినీ పరిశ్రమల అవార్డుల విషయానికొస్తే నంది అవార్డులు ఒక పండుగల నిర్వహించేవారు.. రాష్ట్ర విభజన తర్వాత ఎందుకో గత ప్రభుత్వం ఈ అంశాన్ని పట్టించుకోలేదన్నారు. తెలంగాణ అంటేనే సాంస్కృతిక జీవనం. తెలంగాణ అంటేనే ఆట, పాట.. ఇక్కడ బాధ వచ్చిన సంతోషం వచ్చినా పాట ద్వారానే వ్యక్త పరుస్తాము అని వివరించారు. తెలంగాణ సంస్కృతి చాలా గొప్పది... అందర్నీ అక్కున చేర్చుకొని, ప్రేమించే సంస్కృతి మన రాష్ట్రంలో ఉంటుంది అన్నారు. అసమానతలు, వైరుధ్యాల నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్నారు అని వివరించారు. పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా అంటూ సమాజాన్ని తెలంగాణ రాష్ట్ర సాధనకు సమాయత్తం చేసి నడిపించిన ప్రజా యుద్ధనౌక గద్దర్ అని డిప్యూటీ సీఎం అన్నారు. గద్దర్ ఒక లెజెండ్, ఒక శతాబ్ద కాలంలో ఆయన లాంటి వ్యక్తి పుడతారని నేను అనుకోవడం లేదని, ప్రపంచంలోని అన్ని సమస్యలపై ఆయన ప్రజలను పాటలతో కదిలించాలని తెలిపారు. తెలంగాణ ఆట, పాటను ప్రపంచానికి పరిచయం చేసిన మహెూన్నత వ్యక్తి గద్దర్ అని అన్నారు. తెలంగాణలో ఏ గ్రామంలో చూసిన గద్దర్ లాగే పాడాలని ప్రయత్నిస్తుంటారు. ఆయనను అనుకరిస్తుంటారు తెలంగాణ మొత్తానికి గద్దర్ ప్రతిరూపమని తెలిపారు. అడవి, సినిమా, మానవులు, రాజ్యాంగం అన్నిట్లో గద్దర్ తనదైన ముద్ర వేశారని అన్నారు. గద్దర్ మొదట విప్లవోద్యమ బాటలో అడవి బాట పట్టిన కాలక్రమమైన దేశంలోని అన్ని సమస్యలకు భారత రాజ్యాంగమే పరిష్కారమని భావించి దాన్ని ఆయన విస్తృతంగా ప్రచారం చేశారని వివరించారు. అన్ని అంశాలు పరిశీలించే రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ పేరిట సినిమా అవార్డులు ఇవ్వాలని నిర్ణయించిందని కమిటీ సభ్యులకు వివరించారు. అన్ని అవార్డుల తరహాలోనే అన్ని రంగాలకు గద్దర్ అవార్డులు ఇచ్చుకోవచ్చని తెలిపారు. సినీ పరిశ్రమలోని అందర్నీ గౌరవించుకోవాలి, ప్రతి అవార్డు గొప్పగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతుందని తెలిపారు. గద్దర్ అవార్డుల కార్యక్రమం గొప్ప పండుగలా జరగాలి, ఏ తేదీన జరపాలనేది కమిటీ నిర్ణయం తీసుకోవాలని కోరారు. గద్దర్ ను అత్యంత ప్రీతిపాత్రమైన వ్యక్తిగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. కొద్దిరోజుల్లోనే కమిటీ మరో మారు సమావేశమై త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం కమిటీ సభ్యులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కాన్సెప్ట్ అద్భుతమైనదని ప్రముఖ సినీ నిర్మాత దగ్గుబాటి సురేష్ సమావేశంలో డిప్యూటీ సీఎం కు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్కిల్ యూనివర్సిటీలో యాక్టింగ్ స్కిల్స్ నేర్పించేందుకు ప్రత్యేక కోర్స్ ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులు కోరారు. అన్ని అంశాలు పరిశీలించి ఇంటిగ్రేటెడ్ స్కూల్, స్కిల్ యూనివర్సిటీలో యాక్టింగ్, కల్చర్ కు సంబంధించిన అంశాలకు చోటు కల్పించడం పై నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, కమిటీ సభ్యులు నర్సింగరావు, తనికెళ్ల భరణి, సురేష్ బాబు, తమ్మారెడ్డి భరద్వాజ, దిల్ రాజు, హరి శంకర్, వందేమాతరం శ్రీనివాస్, అల్లాని శ్రీధర్, గుమ్మడి విమల, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంతరావు, కిషోర్ బాబు పాల్గొన్నారు.

# మధుకాన్ షుగర్స్‌లో ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ



### మార్మోగిన అయ్యప్ప "నామ" స్మరణ

### -ఎండీ నామ కృష్ణయ్య స్వామి ఆధ్వర్యంలో జరిగిన పూజలో మాజీ ఎంపీ నామ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామంలోని మధుకాన్ షుగర్స్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌లో సోమవారం సాయంత్రం అయ్యప్ప మహాపడి పూజ మహెూత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, నామ సోదరులు నామ రామారావు, నామ శీతయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం మధుకాన్ షుగర్స్ ఎండీ నామ కృషయ్య స్వామి నేతృత్వంలో, పాక తిల్లం నారాయణ నంబూద్రి గురుస్వామి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య గణపతి, సుబ్రహ్మణ్యం, అయ్యప్పస్వామికి పుష్పాలంకరణ పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద మండపాలు... పుష్పాల అలంకరణ, విద్యుత్ కాంతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వామి వారి పడిపూజకు హాజరైన గాయకుడు జి. శ్రీనివాస్ కుమార్ (డప్పు శ్రీను గురు స్వామి) ఆలపించిన అయ్యప్ప స్వామి పాటలు భక్తులందరినీ ఆకట్టుకున్నాయి. "స్వామియే శరణం అయ్యప్ప", "శరణం శరణం అయ్యప్ప" అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో రాజేశ్వరపురం మార్మోగింది. ఈ మహాపడి పూజ మహెూత్సవానికి పెద్దఎత్తున అయ్యప్ప భక్తులు, స్వాములు హాజరై అయ్యప్ప నామస్మరణ, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం స్వామి వారికి ప్రసాదం పంపిణీ చేసి పూజా కార్యక్రమాలను ముగించారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరావు మాట్లాడుతూ అయ్యప్పస్వామి దీక్ష ఎంతో పవిత్రమైనదని... భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించే స్వాములుకు దైవానుగ్రహం ఎప్పుడూ ఉంటుందన్నారు. అయ్యప్ప స్వామి పూజలు భక్తులను ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దుతాయని, ఈ పూజలో పాల్గొన్న ప్రతీ ఒక్కరూ శాంతి, ఆనందం పొందారని తెలిపారు. నామ కృష్ణయ్య స్వామి అయ్యప్ప స్వామి వారి పాద సేవలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో చెరకు రైతులు, ఫ్యాక్టరీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



# కెనడాతో దైత్య సంబంధాలకు విఘాతం

### నిజ్జర్ హత్యకేసులో సంజయ్ కుమార్ వర్మ పేరు

### తీవ్రంగా స్పందించిన భారత ప్రభుత్వం

### కెనడా డిప్యూటీ హై కమిషనర్ స్టెవార్డ్ వీలర్‌కు సమన్లు

**న్యూఢిల్లీ, అక్షిత బ్యూరో :**

ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలకు విఘాతం కలిగించేలా కెనడా అనుసరిస్తున్న ఘర్షణాత్మక వైఖరిపై భారత్ మరోసారి తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఖలిస్థాన్ ఉగ్రవాది నిజ్జర్ హత్య కేసులో భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మతో సహా పలువురు దౌత్యవేత్తలను అనుమానితుల జాబితాలో చేర్చడం తాజాగా న్యూఢిల్లీ ఆగ్రహానికి కారణమైంది. ఆమేరకు కెనడా ప్రభుత్వం నుంచి తమకు దౌత్యపరమైన సమాచారం అందిందని, ట్రూడో ప్రభుత్వ అభియోగం పూర్తిగా అసంబద్ధమని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. తమ నిరసనను తెలిపేందుకు కెనడా డిప్యూటీ హై కమిషనర్ స్టెవార్డ్ వీలర్‌కు సమన్లు పంపింది. కెనడా పౌరుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత ఏజెంట్ల ప్రమేయం ఉందంటూ గత ఏడాది సెప్టెంబర్‌లో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర ఆరోపణలు చేసినప్పటి నుంచి భారత్-కెనడా మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ట్రూడో ఆరోపణలను భారత్ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. రాజకీయ దురుద్దేశాలతోనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నట్టు ఆక్షేపణ తెలిపింది. కెనడా గడ్డపై ఖలిస్థాన్ అనుకూలవాదులకు చోటు ఇవ్వడాన్ని తప్పుపట్టింది. ఇరుదేశాల మధ్య ప్రధాన అంశం ఏదైనా ఉండే ఇదేనని చెప్పింది. భారత్‌లో వేర్పాటువాదాన్ని ఎగదోసే వారిని మంత్రివర్గంలో చేర్చుకోవడాన్ని గుర్తు చేసింది. కెనడా నుంచి ఆదివారంనాడు దౌత్యపరమైన సందేశం రావడంపై భారత విదేశాంగ శాఖ తక్షణం స్పందించింది. ట్రూడో ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే భారత హైకమిషనర్ వర్మపై ఉద్దేశపూర్వకమైన ఆరోపణలు చేస్తోందని, ట్రూడో 2023లో ఆరోపణలు చేసినప్పటి నుంచి తమ ఆరోపణలకు సంబంధించిన ఎలాంటి సమాచారాన్ని భారత్‌తో పంచుకోలేదని విదేశాంగ శాఖ వెల్లడించింది. తాము పలుమార్లు అభ్యర్థనలు చేసినప్పటికీ పట్టించుకోలేదని పేర్కొంది. తాజా పరిణామాలను బట్టి చూస్తే ట్రూడో సర్కార్ విచారణ పేరుతో కేవలం రాజకీయ లబ్ది కోసమే భారత్‌పై విమర్శలు చేస్తున్నట్టుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. భారత రాజకీయాల్లో ట్రూడో నేరుగా జోక్యం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ తప్పుపట్టింది. భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మకు 36 ఏళ్ల దౌత్య అనుభవం ఉందని గుర్తు చేసింది. భారత దౌత్యవేత్తలపై కల్పిత ఆరోపణలతో కెనడా ప్రభుత్వం చేస్తున్న తాజా ప్రయత్నాలపై తదుపరి చర్యలకు తీసుకునేందుకు భారత్‌కు సర్వ హక్కులు ఉన్నాయని ఎంఈఏ నిష్కర్షగా తేల్చిచెప్పింది. 2018 నుంచే భారత్‌తో ప్రధాని ట్రూడో ఘర్షణాత్మక వైఖరిని అవలంభిస్తున్నట్లు ఆధారాలున్నాయ విదేశాంగ శాఖ ప్రకటనలో పేర్కొంది.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## చదువులు ముందుకు సాగేదెలా ?




వార్త 8లో




www.aakshitha.com
People's voice
# అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary

## తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 15 అక్టోబర్ 2024 పేజీలు : 8


# ఇందిరమ్మ కమిటీలను పూర్తి చేయాలి



## కలెక్టర్ నారాయణ రెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ఇందిరమ్మ కమిటీలను మంగళవారంలోగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం వివిధ అంశాలపై జిల్లా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి చైర్మన్‌గా , స్వయం సహాయక మహిళ సంఘాల...మిగతా 2లో





## పద్మశ్రీ ఆచార్య కూరెళ్ళ విఠలాచారికి సన్మానం

వార్త 8లో



## దేవి నవరాత్రి ఉత్సవాలలో వేలం పాటలో వెండి నాణెం దక్కించుకున్న బండారు శ్రీనివాస్

వార్త 8లో

# ఖమ్మం బీసీ స్టడీ సర్కిల్ లో ఉచిత శిక్షణ పొందిన 53 మందికి టీచర్ ఉద్యోగాలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఉమ్మడి ఖమ్మం జిల్లా లో డీఎస్సీ టీచర్ ఉద్యోగాలకు ఖమ్మం బీసీ స్టడీ సర్కిల్ లో ఉచిత శిక్షణ పొందిన వారిలో 53 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని బీసీ స్టడీస్ సర్కిల్ డైరెక్టర్ జి శ్రీలత తెలిపారు.ఇందులో 33 మంది ఎస్జీటీ టీచర్ ఉద్యోగాలను 20 మంది స్కూల్ అసిస్టెంట్ టీచర్ ఉద్యోగాలను సాధించారు.వీరందరికీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందనలు తెలియజేశారు.



### ధాన్యం సేకరణ ఫిర్యాదులకు

# కంట్రోల్ రూమ్



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ఈ వానాకాలం ధాన్యం సేకరణపై ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ బాగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన వానకాలం ధాన్యం సేకరణ కు సంబంధించి సమాచారం, ఫిర్యాదుల స్వీకరణకు ఉద్దేశించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను ప్రారంభించారు. ఈ వానాకాలం ధాన్యం కొనుగోలులో ఏవైనా సమస్యలు తలెత్తిన రైతులు లేదా ఇతరులు ఈ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన, 24 గంటలు పని చేసే ఫోన్ నెంబర్ 9963407064 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటలకు పని...మిగతా 2లో



## వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

వార్త 8లో

# ఇందిరమ్మ కమిటీలను పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



నుండి ఇద్దరు , ఎస్ సి, ఎస్టీ ,బీసీ ,ఇతరుల నుండి ముగ్గురు, కన్వీనర్ గా గ్రామ పంచాయతీ కార్యదర్శి తో గ్రామస్థాయిలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ,అలాగే మున్సిపల్ పట్టణ స్థాయిలో వార్డ్ కౌన్సిలర్ లేదా ప్రత్యేక అధికారి చైర్మన్ గా, స్వయం సహాయక మహిళా సంఘాల నుండి ఇద్దరు, ఎస్ సి, ఎస్టీ ,బీసీ, ఇతరుల నుండి 3, వార్డు అధికారి కన్వీనర్ గా ఉండేలా వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలని, ఈ మొత్తం ప్రక్రియ మంగళవారం నాటికి (14.10.2024) పూర్తి చేయాలని ఆదేశించారు.గతంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ఇచ్చి బ్యాంకు మార్టి గేజ్ నుండి రిలీజ్ ఆయన పట్టాలను మండలాలు, గ్రామాల వారిగా జాబితా రూపొందించి సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పది రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలన్నారు. ఈ విషయంపై మండల ప్రత్యేక అధికారులు ఈ నెల 16 న వారి మండలాలకు వెళ్లి పర్యవేక్షించాలని చెప్పారు.జిల్లాలో తక్షణమే నిర్దేశించిన చోట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించారు.డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన చోట లబ్ధిదారుల జాబితాను పారదర్శకంగా రూపొందించాలని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులన్నింటిని వెంటనే పరిష్కరించాలని, ఫిర్యాదులు పెండింగ్ లో ఉంచవద్దని తెలిపారు .ఈ సోమవారం మొత్తం( 34) మంది ఫిర్యాదులుదారులు వారి ఫిర్యాదులను సమర్పించగా అందులో రెవెన్యూ శాఖకు సంబంధించి (24),ఇతర శాఖలకు సంబంధించి (10) ఫిర్యాదులు ఉన్నాయి.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# ధాన్యం సేకరణ ఫిర్యాదులకు కంట్రోల్ రూమ్



(మొదటి పేజీ తరువాయి)

చేసే విధంగా రెండు విడతలలో విధులు నిర్వహించేలా సిబ్బందిని నియమించడం జరిగిందని, ఈ కంట్రోల్ రూమ్ లో వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాలు, రెవెన్యూ తదితర శాఖలకు సంబంధించిన సిబ్బంది పని చేస్తారని స్పష్టం చేశారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాలలో ఏదైనా ఇబ్బందులు ఏర్పడిన, లేదా ఎక్కడైనా ధాన్యం కొనుగోలు జరగకపోయినా వెంటనే కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేసి తెలియజేయవచ్చని, సంబంధిత అధికారులతో ఆ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు.అదేవిధంగా రాష్ట్రస్థాయిలో సైతం ధాన్యం సేకరణ,కొనుగోలుకు సంబంధించి ఫిర్యాదుల స్వీకరణకు రాష్ట్రస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్రస్థాయి కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1 9 6 7 లేదా 180042500333 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని ఆయన స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.

# బాల్యవివాహాలు చేస్తే చట్టరీత్యా నేరం- బాలల సంరక్షణ అధికారిని

**అక్షిత ప్రతినిధి: ఆర్మూర్,**



ఆర్మూర్, మండలం గోవింద్ పెట్ గ్రామంలో బాల్య వివాహం జరుగుతుందనే అందిన సమాచారం మేరకు జిల్లా బాలాల సంరక్షణ అధికారులు గ్రామానికి చేరుకొని బాల్య వివాహం చేయడానికి ప్రయత్నిస్తున్న వారి కుటుంబ సభ్యులను కలిసి కౌన్సెలింగ్ ఇచ్చారు.18 సంవత్సరాలు నిండకుండా మైనర్లకు వివాహం జరిపిస్తే చట్టరీత్యా నేరం అవుతుందని దానికి శిక్ష రెండు సంవత్సరాల జైలు తో పాటు లక్ష రూపాయల జరిమానా ఉంటుందని అలాగే మైనర్లకు వివాహం జరిపిస్తే అనేక ఆనరోగ్య సమస్యలు ఉంటాయని వారి యొక్క తల్లిదండ్రులకు తెలిపారు. ఇలాంటి వివాహాలను ఎవరు కూడా ప్రోత్సహించరాదని జిల్లా అధికారులు తెలిపారు. గ్రామాలలో ఇలాంటి చర్యలకు పాల్పడితే ప్రోత్సహించే వారిని కూడా బాధ్యులను చేస్తూ వారికి కూడా జైలు శిక్ష పడుతుందని అధికారులు తెలిపారు. జిల్లా అధికారులతో పాటు ఆర్మూర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఏరియా అధికారులు గ్రామంలోని పంచాయతీ సెక్రెటరీ అంగన్వాడీ టీచర్లు.పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ సాయిబాబా మరణం అత్యంత బాధాకరం

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్**

చేర్యాల అక్టోబర్ 14 అక్షిత ప్రతినిధి: పౌరహక్కుల నేత, విప్లవ మేధావి ప్రొఫెసర్ జీ ఎన్ సాయిబాబా మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రొఫెసర్ సాయిబాబాను మతోన్మాద మోడీ ప్రభుత్వం ఏడు సంవత్సరాలకు పైగా మహారాష్ట్ర జైలులో నిర్బంధించిందని అన్నారు. 90 శాతం అంగవైకల్యం కలిగిన సాయిబాబాకు కనీసం వైద్య సదుపాయం కూడా కల్పించకుండా మానసిక, శారీరక ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. సాయిబాబా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుండె పోటుతో మరణించడం అత్యంత బాధాకరమని, ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. దోపిడి వ్యవస్థ నిర్మూలనకై నూతన ప్రజాస్వాంక విప్లవ సాధన కొరకు వ్యతిరేకంగా పోరాటమే కామ్రేడ్ సాయిబాబాకి నిజమైన నివాళులర్పించిన వాళ్ళమవుతామని ఆయన అన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఈరి భూమయ్య, సీపీఐ మండల కౌన్సిల్ సభ్యులు గూడెపు సుదర్శన్, గజ్జల సురేందర్, మహేష్, వినయ్ రెడ్డి ఉన్నారు.



# చిన్నారిని ఆశీర్వదించిన నల్లమోతు సిద్ధార్థ

**మాడుగులపల్లి, అక్షిత న్యూస్ :**

మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నకిరేకంటి రాబర్ట్ ప్రసన్నల కుమార్తె మిర్యాలగూడలోని ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రసవించడంతో మిర్యాలగూడ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ రాష్ట్ర అధ్యక్షుడు అమరార పు తిరుమలేష్, కుక్కడం మాజీ ఎంపీటీసీ శర్మ, తెలంగాణ సాంస్కృతిక కళా విభాగం రాష్ట్ర అధ్యక్షులు రామ కమలహాసన్, ఎన్ ఎస్ ఏ జిల్లా నాయకులు నకిరేకంటి భాస్కర్, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు నందిపాటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు



# ప్రజలకు హానిచేసే పరిశ్రమలను అనుమతించేది లేదు- ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట ప్రాంత ప్రజలకు హాని కలిగించే ఎలాంటి పరిశ్రమనైనా అనుమతించేది లేదని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్పష్టం చేశారు.రామన్నపేట మండల కేంద్రంలో సోమవారం జరిగిన కాంగ్రెస్ నాయకుడు పూస బాలకిషన్ జన్మదిన వేడుకలు హాజరై అయన మాట్లాడుతూ రామన్నపేట పట్టణంలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ కి పూర్తి వ్యతిరేకం అని తెలిపారు. ప్రజలకు హాని కలిగించే విషయంలో అస్సలు సాహించేది లేదన్నారు.అఖిలపక్షానికి నా పూర్తి మద్దతు ఉంటుంది అని చెప్పారు. అంబుజా కంపెనీ పెట్టకుండా ఉమ్మడి జిల్లా మంత్రులకు, సీఎం దృష్టికి తీసుకువెళ్తా అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా స్థాయి ,నియోజకవర్గ స్థాయి ,మండల స్థాయి , వివిధ మండల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి శ్రీజ



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి శ్రీజ ప్రజల దరఖాస్తులను స్వీకరించారు.టేకులపల్లి ప్రాంతానికి చెందిన శారద తనకు కుట్టు మిషన్ శిక్షణ ఇన్స్పెక్టర్ గా నియమించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు పరిశీలించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఖమ్మం నగరానికి చెందిన పి. దేవీ కరుణ తనకు సొంత ఇంటి జాగా లేదని ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ ఐ విభాగానికి రాస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.సత్తుపల్లి మండలం కాకర్లపల్లి రెవెన్యూ గ్రామ వాసి జొన్నలగడ్డ రాములు తన తల్లి పేరుపై ఉన్న పట్టా మీద సర్వే నెంబర్ 10 గుంటల భూమిలో 2 గుంటలలో అమ్మవారి దేవాలయం నిర్మాణం చేయగా మిగిలిన భూమి ఆక్రమించి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ప్రయత్నిస్తున్నందున తగు చర్యలు తీసుకోవాలని కొరుతూ దరఖాస్తు చేసుకోగా కల్లూరు రెవెన్యూ డివిజన్ అధికారి రాస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం జిల్లా అధికారులతో పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు బయో మెట్రిక్ అటెండెన్స్ వివిధ అంశాలపై అదనపు కలెక్టర్ సమీక్షించారు.జిల్లాలో అధికంగా పెండింగ్ ఉన్న ప్రజావాణి దరఖాస్తులను అదనపు కలెక్టర్ శాఖల వారీగా సమీక్షించి దరఖాస్తులను త్వరగా పరిష్కరించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.మండలంలో పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులపై మండల ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రభుత్వ అధికారుల సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ పై అదనపు కలెక్టర్ సమీక్షించారు. బయో మెట్రిక్ అటెండెన్స్ తక్కువ నమోదు కావడం పట్ల అదనపు కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ సిబ్బంది రెగ్యులర్ గా బయో మెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలని అన్నారు. ఫీల్డ్ స్టాఫ్ ప్రభుత్వ కార్యాలయాలకు నివేదికలు సమర్పించే సమయంలో కూడా తప్పనిసరిగా బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి శాఖ అధికారి వారి పరిధిలోని సిబ్బంది అటెండెన్స్ రెగ్యులర్ గా మానిటర్ చేయాలని పదవీ విరమణ పొందే వారికి కలెక్టరేట్ సమావేశం మందిరంలో సన్మానించడంతో పాటు రిటైర్మెంట్ రోజే బెనిఫిట్స్ అందే విధంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారని దీనికి సంబంధించి జిల్లా అధికారులు తమ కార్యాలయ పరిధిలో రిటైర్ అయ్యే వారి వివరాలు నిర్దేశిత ఫార్మాట్ లో వెంటనే అందజేయాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్ష రైనా డిఆర్డిఓ సన్యాసయ్య జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ జిల్లా అధికారులు కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల సూపరింటెండెంట్ లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ సినిమా అవార్డులకు కసరత్తు





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గద్దర్ సినిమా అవార్డుల ఎంపికపై విధివిధానాలు ఖరారు చేయడానికి సోమవారం సచివాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అవార్డుల కమిటీ చైర్మన్ బి. నర్సింగ్ రావు, వైస్ చైర్మన్ దిల్ రాజు, సలహా మండలి సభ్యులు తమ్మారెడ్డి భరద్వాజ, గుమ్మడి వెన్నెల, తనికెళ్ళ భరణి, డి. సురేష్ బాబు, వందేమాతరం శ్రీనివాస్, అల్లాని శ్రీధర్, సానా యాదిరెడ్డి, హరీష్ శంకర్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్, రాష్ట్ర ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ హనుమంత రావు, ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబులు పాల్గొన్నారు.

# ఘనంగా పూస బాలకృష్ణ జన్మదిన వేడుకలు

## - శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూస బాలకిషన్ 50వ జన్మదిన వేడుకలు రామన్నపేట పట్టణంలోని మల్లికార్జున్ పంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించరు.ఈ వేడుకకు ముఖ్యతిధిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై పూస బాలకృష్ణ తో కలిసి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ జిల్లా స్థాయి ,నియోజకవర్గ స్థాయి ,మండల స్థాయి , వివిధ మండల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆణిముత్యాలు ఈ అన్నాతమ్ముళ్లు

## నిరుపేద కుటుంబంలో పుట్టి ఉన్నత స్థాయికి

## అంబేద్కర్ యువజన సంఘం సన్మానం

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

నిరుపేద కుటుంబంలో జన్మించిన ఇద్దరు అన్నదమ్ములు పరిమితమైన వనరులతో విద్యాభ్యాసాన్ని పూర్తిచేసి జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడి ఎందరికో ఆదర్శంగా నిలిచారు. మండలంలోని పెరికవేడు గ్రామానికి చెందిన అన్నదమ్ములు గారె కిరణ్, గారు సుమన్ లు మంచి ఉద్యోగాలు పొంది పట్టుదలతో ప్రయత్నం చేస్తే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించారు. కిరణ్ ఇటీవల విడుదల చేసిన గురుకుల పీజీటీ టీజీటీ ఉద్యోగాలకు ఎన్నికయ్యారు దీంతోపాటు 2024 డీఎస్సీ పరీక్షలో స్కూల్ అసిస్టెంట్ హిందీ గా సెలెక్ట్ కావడం జరిగింది. ఇతనికి రెండు సంవత్సరాల వ్యవధిలోనే మూడు ఉద్యోగాలు రావడంతో ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఇదే కుటుంబానికి చెందిన గారె సుమన్ 2008 సంవత్సరంలో ఎస్ఎస్సి పూర్తిచేసుకుని త్రిబుల్ ఐటీ బాసరలో సీటు సాధించి కెమికల్ ఇంజనీర్గా బీటెక్కు పూర్తి చేయడం జరిగింది అనంతరం ఉస్మానియా యూనివర్సిటీలో ఎంటెక్ పూర్తి చేసి హైదరాబాదులో పీహెచ్డీ పూర్తి చేసి జర్మనీలో సైంటిస్ట్ గా పని చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఇరువురు అన్నదమ్ములు ఉన్నతమైన స్థానాలలో ఉండి గ్రామానికి మంచి పేరును తీసుకొచ్చారని వీరిని ఆదర్శంగా తీసుకుని గ్రామంలోని యువత ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడంతోపాటు ఉన్నత స్థానాలను సాధించే విధంగా ప్రయత్నించాలని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు



# పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి..బిసి నేత లింగంగౌడ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



వరంగల్ జిల్లా దేశాయిపేటలో సామాజిక తత్త్వవేత మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తు పట్టణంలోని సాగర్ రోడ్డులోని పూలే విగ్రహానికి పాలాభిషేకం చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాల పెన్నిధి తన జీవితాన్ని పేద వర్గాలకు అంకితం చేసిన మహనీయుని విగ్రహాన్ని కూల్చడం మూర?పు చర్యగా జాజుల అభివర్ణించారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్ లో ఇలాంటివి పునరావృతం గాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, ఏఐఎంఐఏం జిల్లా కార్యదర్శి సయ్యద్ ఫారూక్, దేవతల సైదులు, నామ రవీందర్ పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

## ధాన్యం, ప్రత్తి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి. మండలాలకి కేటాయించిన ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యటనలు చేయాలి .

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత తో కలిసి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజుల్లో ప్రతి మండలంలో సన్న రకం వడ్లకి, దొడ్డు రకం వడ్లకి విడివిడిగా ఒక్క కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని 15 రోజులలో అన్ని కొనుగోలు ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు.జిల్లా లో ప్రత్తి కొనుగోలు చేయుటకు ఏడు మిల్లులు ఏర్పాటు చేయటం జరిగిందని అన్ని మిల్లులకి సూచనలు ఇవ్వటం జరిగిందని రైతులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయటానికి అధికారులు చూడాలని తెలిపారు.జిల్లా లో ఎక్కువ వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు కాబట్టి అధికారులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలని ఏమైనా కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు జరిగితే అధికారులపై చర్యలు తీసుకోవటం జరుగుతుందని కలెక్టర్ ఆదేశించారు.తేమ కొలిచే యంత్రాలు, పాడి క్లీనర్స్ లను కొనుగోలు కేంద్రాలకు తరలించాలని మార్కెటింగ్ అధికారులకు సూచించారు. అలాగే కొనుగోలు కేంద్రాలలో కనీస మౌళిక వసతులు, టార్పలీన్ పట్టాలు ఏర్పాటు చేయాలని డి ఆర్ డి ఎ పిడి కి సూచించారు.మండలాలకి కేటాయించిన ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలకి సంబందించి క్షేత్ర స్థాయి లో పర్యటన లు చేస్తూ మండల స్థాయి బృందాలతో కలిసి ఎక్కడ ఏర్పాటు చేయాలో ప్రణాళికలు సిద్ధం చేసి నివేదికలు అందించాలని తెలిపారు.అలాగే ప్రత్యేక అధికారులు మండలాలలో, గ్రామాలలో వారం లో రెండు రోజులు పర్యటనలు చేస్తూ అభివృద్ధి పనులు,శానిటేషన్, హెల్త్,పాఠశాలలు కి సంబందించిన పనులపై నివేదికలు అందించాలని తెలిపారు.ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీ లు ఏర్పాటు చేయుటకు జి ఓ విడుదల చేసిందని గ్రామాలలో, మున్సిపాల్టీ లలో త్వరగా ఏర్పాటు చేయాలని అధికారులకిసూచించారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ కింద నియోజకవర్గానికి ఒక్క గ్రామం, ఒక్క వార్డు సర్వే పూర్తి చేసి ఆన్లైన్ లో వివరాలు నమోదు చేయటం జరుగుతుందని మిగిలిన గ్రామాలలో కూడా త్వరలో సర్వే జరుగుతుంది కాబట్టి అధికారులు జిల్లా మొత్తానికి సర్వే కి సంబంధించి ప్రణాళికలు యుద్ధప్రతిపాదికన సిద్ధం చేయాలని సూచించారు.ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పర్యటనలు చేస్తూ పరిష్కరించాలనిఅన్నారు.తహసీల్దార్ లు అందరు ఎస్ ఎస్ ఆర్, స్పెషల్ క్యాంపెనింగ్ డే స్ నిర్వహించుటకు ప్రణాళికలు సిద్ధంచేసుకోవాలనితెలిపారు.దసరా పండుగ సెలవులు పూర్తి అయి మరల రెసిడెన్సీయల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు ప్రారంభం అవుతాయి కాబట్టి జిల్లా సంక్షేమ అధికారులు పరిశీలించి రెసిడెన్సీ యల్ పాఠశాలలు, వసతి గృహాలు ప్రారంబానికి సిద్ధం చేయాలని తెలిపారు.నేటి ప్రజావాణి లో భూ సమస్య లకి సంబదించి 9 ధరఖాస్తులు,జిల్లా పంచాయతీ అధికారికి 6,డి ఆర్ డి ఎ కి 3 ధరఖాస్తులు, వ్యవసాయ శాఖ కి 3 ధరఖాస్తులు,డి డబ్ల్యూ ఓ కి 2 ధరఖాస్తులు,ఇతర శాఖలకి సంబంధించి 9 ధరఖాస్తులు, మొత్తం 32 ధరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో డిఆర్ డిఎ పిడి వివి అప్పారావు, డిపిఓ నారాయణ రెడ్డి,డియంహెచ్ ఓ కోటాచలం, డిఈఓ అశోక్, డిసిఓ పద్మ, డిఎఓ శ్రీధర్ రెడ్డి,సంక్షేమ అధికారులు శంకర్, లత,జగదీశ్వర్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గాలికుంటు వ్యాధి టీకాలు ..డాక్టర్ నాయిని రమాదేవి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఈ నెల 15నుండి నవంబర్ 14 వరకు 3 నెలలు పైబడిన దూడలకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయనున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ నాయిని రమాదేవి విలేఖరులకు సోమవారం తెలిపారు. మిర్యాలగూడ పట్టణానికి పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ రావు, విఏ ఆసీమ్, ఓఎస్ లు నారాయణ, శ్యాంలు, గోపాలమిత్రలు, శ్రీను, ప్రవీణ్, నాగమ్మ, శ్రీనులు మిర్యాలగూడ మండలంలోని కొన్ని గ్రామాలు, పట్టణంలోని కొన్ని వాడల్లో, ఆలగడప పశువైద్యశాల పరిధిలోని 27 గ్రామాలకు డాక్టర్ రమాదేవి, విఏ సుబానా, శ్రీకాంత్, ఓఎస్ వాళ్యా, విజయ, గోపాలమిత్రలు వెంకట్ రెడ్డి, అశోక్, తుంగపాడు పివిసి పరిధిలోని 27 గ్రామాలకు డాక్టర్ జ్ఞానేశ్వర్ ప్రసాద్, విఎల్ఓ నజీర్, జెవిఓ జానిపాషా, కృష్ణ, ఓఎస్ నర్సయ్య, ఎఎంలు వెంకట్ రెడ్డి, విజేందర్, సతీష్, ప్రభాకర్, సందీప్ లు ప్రతి రోజు ఉదయం 7 నుండి 11 గంటల వరకు బృందాలకు కేటాయించిన గ్రామాలకు సిబ్బందితో టీకాలు వేస్తారని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రభుత్వం తక్షణమే పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి,

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

ఫీజులను విడుదల చేయకపోవడం వల్ల ఇప్పటికే చాలా రకాల ప్రవేశ పరీక్షలు పూర్తి అయ్యి ఉన్నత చదువులకు వెళ్ళేవారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ,పేద విద్యార్థులు తమ అప్పులు చేసి మరి సర్టిఫికేట్స్ తీసుకుంటున్నారు. ఒక్క ప్రక్కన విద్యార్థులు ఇబ్బందులు, మరోవైపు యాజమాన్యాలు అప్పులు తెచ్చి నడిపిస్తున్నామని ,జీతాలు చెల్లించలేమని ఈరోజు నుంచి కళాశాలల బంద్ కు పిలుపునిచ్చారు. దీనిని ప్రభుత్వం యాజమాన్యాలతో చర్చించి పేద విద్యార్థులు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో డిగ్రీ %డ% పి.జి. కళాశాలలు కంటే ప్రైవేట్ రంగంలో ఎక్కువ ఉన్నాయని వాటిలో ఎక్కువ మంది పేద విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ విద్యార్థులే నష్టపోతారని ,ఒక్క ప్రక్కన విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభం చేస్తూనే విద్యార్థుల ఫీజులను గత ప్రభుత్వం వలె విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గించి విద్యను ప్రైవేట్ రంగంలో మార్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు. తక్షణమే ప్రభుత్వం ఫీజులను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

రాయపర్తి అక్షిత ప్రతినిధి

మండలంలోని మహబూబ్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ మైనోదిన్ తండ్రి సయ్యద్ గోరేమియా గత కొద్ది రోజుల క్రితం మరణించగా సోమవారం నాడు వారి కుటుంబ సభ్యులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కుంట రాజు నాయనమ్మ కుంట చంద్రమ్మ ప్రథమ వర్ధంతిలో రవీందర్ రెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సోమనాథ ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి మండల సీనియర్ నాయకులు ఏసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ ఇల్లందుల భగవాన్ గ్రామ పార్టీ అధ్యక్షులు పెండ్లి మొగిలి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్రా మల్లయ్య మచ్చ నిల్లయ్య, గోవర్ధన్ రేడ్డి, మునవత్ రవి, కుంట రా%శీ%మూర్తి, రంగా రేడ్డి, పీరాని ప్రవీణ్, నల్ల మహేందర్ మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# నూతన గృహప్రవేశానికి హాజరైన బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు



ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో బోయిన వీరయ్య పద్మ నూతన గృహప్రవేశానికి హాజరైన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు. ఈ కార్యక్రమంలో బోయిన నాగరాజు తీగ రమణయ్య పతానపు నాగయ్య తీగ వెంకటేశ్వర్లు డేగల రోశయ్య బోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన - సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి

## - ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది

నాంపల్లి, అక్షిత న్యూస్:





మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సింగల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం రైతుల ప్రభుత్వం ఈ ప్రభుత్వంలో సన్న వరి ధాన్యం ఒక్కో క్వింటాల్ కు రూ. 500 రూపాయలు బోనస్ గా ఇవ్వడం జరిగింది. కావున రైతులు దాన్యం తెచ్చేటప్పుడు తేమశాతం 17% ఉండేటట్టు తాలు లేకుండా పొలాల వద్దనే వరి ధాన్యాన్ని ఆరబెట్టాలని అదేవిధంగా దళారుల చేతులు మోసపోకుండా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి గిట్టుబాటు ధరకు అమ్ముకోవాల్సిందిగా దళారులకు అమ్మి మోసపోవద్దని ఆయన రైతులకు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో గగులోత్ దేవ సింగ్, అగ్రికల్చర్ ఏవో మల్లేష్, మానేటింగ్ ఆఫీసర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి , మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, మామదాపురం మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు పానుగంటి వెంకటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ బెల్లి సత్తయ్య, పిఎసిఎస్ సిబ్బంది. మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ అంజయ్య చారి, పూలగిరి. మాజీ రైతులు శేఖర్, నరసింహా, కిషన్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూస బాలకృష్ణ జన్మదిన వేడుకలు

## - శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వేముల వీరేశం

యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూస బాలకిషన్ 50వ జన్మదిన వేడుకలు రామన్నపేట పట్టణంలోని మల్లికార్జున్ పంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించరు. ఈ వేడుకకు ముఖ్యతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై పూస బాలకృష్ణ తో కలిసి కేక్



కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రామన్నపేట పట్టణంలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ కి పూర్తి వ్యతిరేకం అని తెలిపారు. ప్రజలకు హాని కలిగించే విషయంలో అస్సలు సాహించేది లేదన్నారు. అఖిలపక్షానికి నా పూర్తి మద్దతు ఉంటుంది అని చెప్పారు. అంబుజా కంపెనీ పెట్టకుండా ఉమ్మడి జిల్లా మంత్రులకు, సీఎం దృష్టికి తీసుకువెళ్తా అని అన్నారు. పూస బాలకృష్ణ కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ జిల్లా స్థాయి ,నియోజకవర్గ స్థాయి ,మండల స్థాయి , వివిధ మండల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపు యువజన సంఘం నూతన కమిటీ

చేర్యాల అక్టోబర్ 14 అక్షిత ప్రతినిధి: చేర్యాల మండలంలోని చుంచన కోట గ్రామ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో యువజన కమిటీ ఎన్నికలను నిర్వహించగా మున్నూరు కాపు యువజన సంఘం గౌరవ అధ్యక్షులు గా కుంట సత్యనారాయణ, యెాష బోయిన రవి, మన్నె రాజు కాగా, యువజన సంఘం అధ్యక్షులుగా కుంట జగన్, ఉపాధ్యక్షులుగా ఆది శ్రీనివాస్, యెషబోయిన నాగరాజు, ప్రధాన కార్యదర్శులు కుంట బాబు, కోశాధి కారి ఆది సిద్దేశ్వర్, ప్రచార కార్యదర్శి యెషబోయిన మహేష్, మరియు కార్యవర్గ సభ్యు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు అధ్యక్ష పదవిని నియమించిన అందులకు, మన సంఘ సభ్యులందరికి ధన్యవాదాలు తెలుపుతూ, సంఘం అభివృద్ధికై మరింత బాధ్యతతో పని చేస్తానని తెలిపారు.



# నేడు జరిగే పరిశ్రమ ఏర్పాటును నిరసిస్తూ అఖిలపక్షాల సదస్సును జయప్రదం చేయండి

యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి

ఆదాని-అంబుజా సిమెంటు పరిశ్రమను వ్యతిరేకిస్తూ పర్యావరణ పరిరక్షణ వేదిక, అఖిలపక్షాల ఆధ్వర్యంలో నేడు రామన్నపేటలో జరగబోయే సదస్సుకు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై పాల్గొనాలని అఖిలపక్ష నాయకులు తెలిపారు. స్థానిక రహదారి బంగ్లాలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతూ 15వ తేదీన రామన్నపేట మండల కేంద్రంలో జరిగే సదస్సుకు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కాలుష్యం పరిశ్రమ నుండి వచ్చే ముప్పును అవగాహన చేసుకుని ఐక్యంగా ఉద్యమించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి మల్లారెడ్డి,పోచబోయిన మల్లేశం,ఊట్కూరి నర్సింహ,జల్లెల పెంటయ్య,గంగుల రాజిరెడ్డి,యండి పాల్గొన్నారు.



# జ్యోతి రావు పులే విగ్రహ ధ్వంసం పట్ల ఖండన

వరంగల్, అక్షిత బ్యూరో



12వ డివిజన్ దేశాయిపేట లో దసరా రోజు రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు జ్యోతిబాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేయడం బాధాకరం అని జ్యోతిబా పూలే విగ్రహాన్ని పునర్ నిర్మించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ12వ డివిజన్ అధ్యక్షులు విప్ప సుధాకర్13 డివిజన్ అధ్యక్షులు జన్ను సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పుల మాలలు వేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ ఆశయాలను కొనసాగించాలని మాట్లాడడం జరిగినది అనంతరం జ్యోతిబాపూలే కొత్త విగ్రహాన్ని పూలమాల వేశారు. కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి బైరి మురళి కృష్ణ స్పోక్ పర్సన్ ఆడెపు వెంకటేష్ జిల్లా కార్యదర్శి వెంకటెష్ ఓబీసీ జిల్లా సభ్యులు నాగరాజు గౌడ్, తిరుపతి పాల్గొన్నారు.

# ఆదివాసుల ఆరాధ్య దైవం ప్రొఫెసర్ సాయిబాబా

## జన చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని

కోదాడ అక్షిత ప్రతినిధి



జన చైతన్య వేదిక పూర్వ ప్రస్తుత పిడిఎస్యు నాయకులు ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ఎమ్మెస్ కళాశాలలో ప్రపంచ మేధావి పౌర హక్కుల నాయకులు జి ఎన్ సాయిబాబా సంతాప సభ నిర్వహించారు ఈ సందర్భంగా జనచైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు (చిన్ని) కో కన్వీనర్ బంగారు నాగమణి పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ రాజ్య హింసకు వ్యతిరేకంగా ఆదివాసుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన సాయిబాబా చేయని నేరానికి 10 సంవత్సరాలు కఠిన కారాగారా శిక్షణ అనుభవించారు 90 శాతం అంగవైకల్యం ఒకవైపు మరోవైపు అనారోగ్య సమస్యలు వెంటాడుతున్న సమాజ మార్పు కోసం రాజ్యహింసకు గురైన ప్రజల న్యాయం కోసం జరిగిన పోరాటంలో పాల్గొని అండగా నిలిచారని గుర్తు చేశారు. తొలుత సాయిబాబా చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో విజయకుమార్ రాపర్తి రామ నరసయ్య బడుగుల సైదులు అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి రాయపూడి వెంకటనారాయణ నారపు రాజు హరికిషన్ రావు ఎస్కే మస్తాన్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఘనంగా బోదులబండ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం బోదులబండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1997-1998 లో 10 వ తరగతిలో చదివిన 40 మంది పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 25 ఏండ్ల తరువాత కలిసిన ఆనందంలో ప్రతి ఒక్కరూ ఒకరినొకరు వివిధ రంగాలలో స్థిరపడిన వారు పరిచయం చేసుకొని తమ హై స్కూల్ విద్యని నేర్పిన ఉపాధ్యాయులను వారి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ముందుగా తమతో పాటు కలిసి చదువుకొని వివిధ కారణాలతో మృతి చెందిన మిత్రులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనంతు నవీన్ జర్నలిస్టు తుమ్మ ఉపేందర్ ఫిజిక్స్ లెక్చరర్ ఎలుగూరి వీరభద్రమ్ ఉపాధ్యాయులు గోనే వెంకటేశ్వర్లు పరకాల శ్రీనివాస్ కలకోట నవీన్ కట్టా లింగరావు ఎటుకూరి నరేష్ (ఆర్టీసి) వీసం ఉమా స్వప్న చంద్రకళ వారి అమూల్యైన సందేశాన్ని ఇచ్చారు. అనంతరం వారు అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆటపాటలతో ఆడిపాడి ఆనందం వ్యక్తం చేశారు. క్లాస్మేట్స్ అందరూ సహపంక్తి భోజనం చేసి ఆనందోత్సవాలతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు.



# ఘనంగా శ్రీ దుర్గాదేవి అమ్మవారి దివ్య శోభా యాత్ర

## – శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళల ఆటపాటలతో, డప్పు చప్పుల సందడి



యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి

దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీ దుర్గా దేవి అమ్మవారికి భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో నవరాత్రులు పూజా కార్యక్రమాలు జరిపించి ఆదివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు భక్తులు, చుట్టుపక్కల గ్రామాల జన సందోహం నడుమ మహిళల ఆటపాటలతో, డప్పు చప్పులతో, ప్రత్యేక లైటింగ్ సిస్టంతో దుర్గాదేవి అమ్మవారి దివ్య శోభాయాత్రను అంగరంగ వైభవంగా జరిపించారు.



# అర్హులైన పేదల ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చి మాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## కొత్తపల్లి శివకుమార్ సీపీఐ ఎం.ఎల్మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి

**సూర్యాపేట అక్షిత బ్యూరో**



జిల్లా కేంద్రంలోని కుడ కుడ లో నివసిస్తున్న పేదల ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని మాపై మా పార్టీపై పనిగట్టుకొని కొందరు కిరాయి వ్యక్తులు వారి వెనుక ఉండి నడిపిస్తున్న రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ గారికి సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి నిలువ నీడలేని నిరుపేదలకు మా పార్టీ ఆధ్వర్యంలో ఇంటి స్థలాల కోసం గుడిసెలేసి అనేక నిర్బంధాలు కేసులు ఎదుర్కొని పోరాటం చేస్తుంటే 2022లో కొందరు గత అధికార పార్టీ నాయకులు మాపై మహిళలపై దాడులు చేయించి పేదలకు ఇంటి స్థలాలు రాకుండా అడ్డుకున్నారు అన్నారు. ఈ ప్రభుత్వ భూమిని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కమిటీ హాల్ కు రాస్తే నోరు విప్పని వారు తిరిగి అదే భూమిలో పేదల గుడిసెలు వేసుకొని జీవిస్తుంటే వారికి ఇంటి పట్టాలు వస్తాయి అనే ఉద్దేశం తోటి కొందరు రాకుండా అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తూ మా మీద మా పార్టీ మీద చెడు ప్రచారం చేస్తున్నారు అన్నారు. ఈ విషయమై ఎంక్వయిరీ చేయించి మా పైన చెడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా యుద్ధ ప్రాతిపదికన ఎంక్వయిరీ చేయించి అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ గారిని కోరడం జరిగింది. కలెక్టర్ స్పందించి చెడు ప్రచారం చేసే వారి పైన చర్యలు తీసుకుంటామని త్వరలోనే అర్హులైన వారికి పట్టాలిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్కె గులాం హుస్సేన్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్కే సయ్యద్ హుస్సేన్,పార్టీ డివిజన్ నాయకులు పిడమర్తి లింగయ్య,ఎస్కే.సయ్యద్ పిఓడబ్ల్యు జిల్లా కోశాధికారి జయమ్మ సహాయ కార్యదర్శ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట పట్టణంలో నిర్వహించు చీఫ్ మినిస్టర్స్ కప్ టార్చ్ రిలే కు స్వాగతం

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సీఎం కప్ %-% 2024 నిర్వహణలో భాగంగా రాష్ట్రంలోని 33 జిల్లాలో టార్చ్ ర్యాలీ నిర్వహించుచున్నారు అందులో భాగంగా తేదీ: 17-10-2024 న మధ్యాహ్నం 12:00 గంటలకు ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాల నుండి కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా మీదుగా కొత్త బస్టాండ్ వరకు టార్చ్ ర్యాలీనిర్వహించనున్నారు. యదాద్రి భువనగిరి జిల్లా నుండి సూర్యాపేట జిల్లాకు విచ్చేయుచున్న టార్చ్ ర్యాలీ టీమ్ కు స్వాగతం పలకడానికి మన సూర్యాపేట జిల్లాలోని జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు, సీనియర్ క్రీడాకారులు, పి.ఈ.టీ. సంఘం ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగ సంఘల ప్రతినిధులు మరియు ఉత్సాహవంతులైన యువతీయువకులు 14 సంవత్సరాలు పైబడినవారు అందరూ సీఎం కప్ %-% 2024 టార్చ్ ర్యాలీలో తేదీ: 17-10-2024 న మధ్యాహ్నం 12:00 గంటలకు ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాల నుండి కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా మీదుగా కొత్త బస్టాండ్ వరకు నిర్వహించనున్న టార్చ్ ర్యాలీ లో పాల్గొనవలసినదినగా యువజన మరియు క్రీడలసంక్షేమ శాఖ జిల్లా అధికారిజి. రామచంద్రరావు తెలిపారు.

# పెండింగ్ లో వున్న ఫీజు రియంబర్స్ మెంట్ - స్కాలర్ షిప్ వెంటనే విడుదల చేయాలి

## బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని భారతీయ జనతా యువమోర్చ నాంపల్లి మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయని కారణంగా దాదాపు 7500 కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం కావస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారిందని ఆయన మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. డి గ్రీ పి జీఇంజనీరింగ్ పూర్తి చేసిన వేలాదిమంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తే కానీ సర్టిఫికెట్లు ఇవ్వమంటూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు ఒకవైపు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తే తప్ప మేము కళాశాలను నడపలేని స్థితిలో ఉన్నామని ప్రైవేట్ యజమాన్యాలు మొరపెట్టుకుంటున్నాయి రియంబర్స్మెంట్ పైన ఆధారపడి నడిపిస్తున్న కళాశాలలు వందల సంఖ్యలో ఉన్నాయి మధ్యలోనే కళాశాల యాజమాన్యాలు చేతులెత్తే పరిస్థితి కనిపిస్తుంది. ఇటు యజమాన్యానికి అటు ప్రభుత్వానికి మధ్యలో బలవుతున్నది విద్యార్థులే డిగ్రీ,ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ రాక ఒకవైపు ఉన్నత విద్యకు మరొకవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికెట్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టివేయబడుతున్నాయి ప్రభుత్వాలు మారుతున్న విద్యావ్యవస్థ తీరు మారడం లేదు విద్యార్థుల జీవితాలు బాగుపడటం లేదు ఉన్న విద్యాలయాలను విద్యా వ్యవస్థను ప్రతిష్ట పర్చల్సిన ప్రభుత్వమే విద్యను అంధకారంలోకి నెట్టు వేస్తూ నూతనంగా ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటుంది. తప్ప ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదు ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో విద్య రంగానికి కేటాయించిన బడ్జెట్లోనే అవగతం అవుతుంది. సంవత్సరాల తరబడి అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్న అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదు ప్రభుత్వం ఇచ్చేటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విద్యార్థుల యొక్క హక్కు అని జ్ఞప్తికి తెచ్చుకొని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రియాంబర్స్ మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల బీజేవైఎం ఆధ్వర్యంలో విద్యార్థులని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చెపడతామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.



# సమగ్ర కులగణనకు ప్రభుత్వం జీవో జారీ పట్ల హర్షం... బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

సమగ్ర కుల గణన జరపాలని నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నామని తెలియజేశారు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ రాహుల్ గాంధీ కి ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి సమగ్ర కుల గణన జరపాలని జీవో జారీ చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీ కులగణన చేపట్టాలని చేసిన ఇన్నేళ్ల మా పోరాటాలకు ఫలితం దక్కింది మొత్తానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగనన చేయడానికి జీవో విడుదల చేయడం శుభ పరిణామం. ఈ పోరాటంలో మేము భాగం కావడం చాలా సంతోషంగా ఉంది. సమగ్ర కుల గణన జరిగి అన్ని రంగాలలో బీసీ,ఎస్సీ ,ఎస్టీ మైనారిటీ లకుదామాషా పద్ధతిలో సీట్లు కేటాయించాలని అన్నారు. ఇది రాష్ట్ర అభివృద్ధికి సంకేతం అని రాష్ట్ర ప్రభుత్వాన్ని కొనియాడారు. చిత్తశుద్ధితో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కి కృతజ్ఞతలు తెలియజేశారు అన్ని బీసీ కుల సంఘాలు నాయకులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.



# పద్మశ్రీ ఆచార్య కూరెళ్ళ విఠలాచారికి సన్మానం

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**

పద్మశ్రీ అవార్డు అందుకున్న సందర్భంగా డాక్టర్ కూరేళ్ల విఠలాచారిని, డాక్టర్ ఆనందం దుర్గాప్రసాద్, గ్రంథ పాలకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల హ యత్నగర్, కుటుంబ సభ్యులు కలిసి విఠలాచారిని సన్మానించడం జరిగింది. డాక్టర్ ఆచార్య కూరెళ్ళ విఠలాచారి గ్రంథాలయ స్థాపనలో తన ఇంటిని గ్రంథాలయంగా మార్చి -గ్రంథాలయం ద్వారా జ్ఞాన సేవ చేస్తున్న ఆచార్య కూరెళ్ళ విఠలాచారిని కలిసి తన కృషిని తెలుసుకోవడం జరిగిందని. కూరేళ్ల విఠలాచారి గ్రంథాలయం అభివృద్ధిలో, సాహిత్య అభివృద్ధి గ్రంథాలయ సమాజ సేవ, భారత ప్రధాని మన్కి బాత్ కార్యక్రమంలో మాట్లాడడం, ముఖ్యంగా ఈ గ్రంథాలయాన్ని పరిశో ధకులు విద్యార్థులు బాగా వినియోగించుకుంటున్నారని, అదేవిధంగా భారత ప్రభుత్వం తన యొక్క సేవను గుర్తించి పద్మ శ్రీ అవార్డు పొందడం, ఎంతో సంతోషదాయకమని, ఉమ్మడి నల్లగొండ జిల్లా, రాష్ట్రానికి సాహిత్య సేవ గ్రంథాలయ సేవ ద్వారా గొప్ప పేరు సంపాదించారని, చాలా విలువైన పుస్తకాలు ఈ గ్రంథా లయంలో అందుబాటులో ఉన్నాయని, డాక్టర్ ఆనంద్ దుర్గాప్రసాద్ భవిష్యత్తులో గ్రంథా లయాభివృద్ధిలో, పాఠకులకు ప్రత్యేకంగా పోటీ పరీక్షల పై అవగాహన సదస్సు నిర్వహిస్తానని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గంధ పాలకులు తపతి, స్వామి, నవనీత, యోగేశ్వర్ ప్రసాద్ పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవాలలో వేలం పాటలో వెండి నాణెం దక్కించుకున్న బండారు శ్రీనివాస్ ముదిరాజ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ యూత్ అసోసియేషన్ అద్వర్యంలో మియాపూర్ విలేజ్ శివాలయం లో ఏర్పాటు చేసిన శ్రీ దేవి నవరాత్రులలో భాగంగా తొమ్మిది రోజుల పూజ చేసిన వెండి నాణెం వేలంలో 223000 రూపాయలు బండారు శ్రీనివాస్ ముధిరాజ్ కుటుంబం దక్కించుకున్నారు.లక్కీ డ్రాలో గోల్కొండ రామకృష్ణ వెండి నాణెం గెలుచుకోవడం జరిగింది. విజేతల కుటుంబ సభ్యుల కు అమ్మ వారి ఆశీస్సులతో పాటు వారు తల పెట్టిన కార్యా లలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్ర మంలో మియాపూర్ గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు మియాపూర్ యూత్ అసోసియేషన్ సబ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

## శ్రీ హనుమాన్ అసోసియేషన్ యూత్ ఆధ్వర్యంలో కోలాటాలు, డ్యాన్సులతో యువత సందడి

యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవిని భక్తులు ఆదివారం సంప్రదాయంగా గంగా ఒడికి సాగనంపారు. రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో శ్రీ హనుమాన్ అసోసియేషన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభయాత్రలో ప్రత్యేక డీజే పాటలు, యువతీ యువకులు ఆటపాటలు, కోలాటాలు, చెక్క భజన ఆకట్టుకున్నాయి. అంతకు ముందు అమ్మవారి చీరెలు, ఇతర సామగ్రిని వేలం వేయగా భక్తులు పోటీ పడ్డారు.

# చదువులు ముందుకు సాగేదెలా ?

## ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి ఎస్ఎఫ్ఐ డిమాండ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందుకు పోయేదేలా అని జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ అన్నారు. ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు లో ముఖ్య భూమిక పోషించిన పేద మధ్యతరగతి విద్యార్థులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పేద, మధ్యతరగతి విద్యార్థుల పక్షాన నిలబడి వారి చదువులు ముందు పోవాలంటే గత పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని చెప్పిన రాష్ట్ర సిఎం తన వద్దనే వుంచుకున్న విద్యాశాఖ ను పటిష్టం చేయడానికి ఎవరి మీద నమ్మకం లేక నావద్ధనే వుంచుకున్నాను చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ కు ఇంటర్, డిగ్రీ, పిజి, బిటెక్ ఇతర కోర్సుల కళాశాలలో చదివే విద్యార్థుల గోడు ప్రభుత్వాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందుకు పోవాలంటే ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలో చదువుకునే ప్రతి విద్యార్థికీ ఆర్టీఎఫ్, ఎంటిఎఫ్ పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేస్తే విద్యార్థుల జీవితాలతో వెలుగులు నిండుతాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీ పరిధిలోని ప్రయివేటు కళాశాల యాజమాన్యాలు సమ్మె నోటీసు ఇచ్చిన ప్రభుత్వంలో గాని విద్యా శాఖ అధికారులకు కాని చీమ కుట్టినట్లు లేదన్నారు. తక్షణమే విద్యా శాఖ అధికారులు ప్రయివేటు కళాశాలలయాజమాన్యాలతో చర్చలూ జరిపి స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి సమ్మె విరమింపచేయాలని కోరడం జరిగింది. ప్రస్తుతం డిగ్రీ విద్యార్థి సెమిస్టర్ పరీక్షలు వస్తున్న నేపథ్యంలొ సమ్మెతో తరగతులు నడవకుండా పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు కోల్పోయే ప్రమాదం వున్నది తక్షణమే న్యాయమైన డిమాండ్ల పరిష్కారం చేయాలని కోరారు.ప్రభుత్వం పంతాలకు పట్టింపులకు పోయి పేద, మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే ప్రభుత్వానికి కూడా గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బ్రతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దని హెచ్చరించారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమికరించి ఆందోళన లకు పిలుపు నివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. ఈసమావేశంలో నాయకులు న్యూమాన్, ప్రసన్న, వీరన్న, సంపత్, మణి నాయక్, తరుణ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ మిగులు భూములను భూమిలేని పేదలకు పంపిణీ చేయాలి

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**




భువనగిరి మండలంలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సర్వే నెంబర్ 259 లోని 700 ఎకరాల పైగా ఉన్న ప్రభుత్వ భూమిని గ్రామంలో భూమి లేని ప్రతి నిరుపేద కుటుంబానికి 3 ఎకరాల భూమిని పంపిణీ చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. సోమవారం మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ 10వ మహాసభ సీనియర్ కామ్రేడ్ కొండ అశోక్ అధ్యక్షతన జరగగా ఈ మహాసభకు ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ వేంటనే అమలు చేయాలని అన్నారు. గత బిఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ఇండ్లు , రేషన్ కార్డులు, అర్హత కలిగిన వారికి పెన్షన్లు ఇవ్వలెదని అన్నారు. ఈ ప్రభుత్వమన్న ఇచ్చి వాగ్దానాల ప్రకారం ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్, అందరికీ రుణమాఫీ వెంటనే ఇవ్వాలని, గ్రామంలో ఇండ్లు ఇండ్ల స్థలాలు లేని ప్రతి కుటుంబానికి 259 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూములలో 200 గజాల ఇంటి స్థలం ఇచ్చి , ఇంటి నిర్మాణానికి రూ.10 లక్ష రూపాయలు ఇవ్వాలని సూచించారు. మంచినీళ్లు , డ్రైనేజీ , విద్యుత్ దీపాలు సరిగా లేకున్నా రాకున్నా ప్రజలు ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదని పంచాయతీ కార్యదర్శులను అడిగితే నిధులు లేవని సమాధానం తప్ప పరిష్కారం చేసే పరిస్థితులు లేరని ఆవేదన వెలుబుచ్చారు. రానున్న కాలంలో ప్రభుత్వ హామీల అమలుకై సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలను కొనసాగిస్తామని నర్సింహ తెలియజేశారు . ఇంకా ఈ మహాసభలో సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మ , మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండమడుగు నాగమణి, శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ , కొండ లక్ష్మయ్య , కాసారం మల్లయ్య , కొండ హైమావతి, కూకుట్ల చొక్కాకుమారి పాల్గొన్నారు.

# రక్తదానం... మహాదానం

## బాలు జన్మదిన వేడుకలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ డిసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ జన్మదిన సందర్భంగా శ్రీ ఆయుష్మాన్ భవ ఫౌండేషన్ (మిత్రబృందం) ఆధ్వర్యంలో సోమవారం రక్తదానం శిబిరం నిర్వహించారు. పట్టణంలోని బంగారుగడ్డలో రక్తదానం శిబిరం నిర్వహించగా 50 మంది యువకులు రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు అత్యవసర పరిస్థితిలో ఉచితంగా అందించనున్నారు. ఈ శిబిరాన్ని చిలుకూరి బాలు ప్రారంభించారు. యువకులు రక్తదానం చేయడంలోప్ ముందుండాలని ఆపదలో ఉన్న పేదవారికి రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని కోరారు. ప్రతి మూడు నెలలకు ఓసారి రక్తదానం చేయడం వల్ల కొత్త రక్తం తయారవుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకొని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు దేశిడి శేఖర్ రెడ్డి, ఎండి.మొయిజ్, షేక్ అబ్దుల్లా, ఫయాజ్, మహ్మద్ షఫీ, షైక్ మునీర్, రహీం, ఖాజా, షరీఫ్ పాల్గొన్నారు.

